aruhi
aruhi group
MAHAA PRABHA NEWS
MAHAAPRABHA.COM
Delivering truth with integrity – the voice of the people."
Email : info@mahaaprabha.com
www.mahaaprabha.com - 9160600610




నమస్తే
# మహాప్రభ
ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ
శుక్రవారం
26-06-2026 సంపుటి : 01 సంచిక : 95 పేజీలు : 08 వెల : ₹ 5/-
తెలుగు దినపత్రిక

BESQATI
www.besqati.com
besqati.com
Contact : info@besqati.com


Published From RANGAREDDY,TELANGANA.తెలంగాణ mahaaprabha.com NAMASTEY MAHAAPRABHA RNI NO : TGTEL/26/A0738 info@mahaaprabha.com

# మరణ మృదంగం

## వెనుజువెలాలో భారీ భూకంపం

40 సెకండ్ల వ్యవధిలో రెండు శక్తివంతమైన భూకంపాలు

- 164 మంది దుర్మరణం, 1000కి పైగా క్షతగాత్రులు: దేశాధ్యక్షురాలు
- మృతుల సంఖ్య 10 వేల నుంచి లక్ష వరకు ఉండవచ్చు: యూఎస్‌జీఎస్
- విపత్తు జోన్‌గా మారిన లాగైర్వా
- ఆపన్న హస్తం అందించిన అంతర్జాతీయ సమాజం
- ముందుగానే హెచ్చరించిన గూగుల్




జాతీయ సెలవు దినం కావడంతో, సాయంత్రం వేళ అందరూ కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతున్నారు. అప్పుడే ఒక అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. కేవలం నిమిష వ్యవధిలోనే వారి నవ్వులను చిదిమేసింది. దక్షిణ అమెరికా దేశమైన వెనెజువెలాలో భారీ భూకంపం ఒకటి దరుచుకుంది. రెండు నిమిషాలు కేవలం 65 సెకన్ల పాటు వచ్చిన ఎర్త్ క్వేక్‌కు పలు నగరాలు, పట్టణాల్లో లక్షలాది ఇళ్లు, భవనాలు కుప్పకూలాయి. అమెరికాకు చెందిన సంస్థ అంచనా ప్రకారం ఈ ఘోర భూకంపంలో దాదాపు 10వేల మంది ప్రజలు మరణించి ఉండొచ్చన్న అంచనాలు భయాన్ని కలిగిస్తున్నాయి.

3











## గతం మర్చిపోండి.. పొరపాట్లు జరగవు

- వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమే ...
- కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు కార్డులు
- రేవంత్ రెడ్డి పాలనలో రియల్ ఎస్టేట్ దివాళా
- గత ప్రభుత్వంలోనే షాబాద్‌కు భారీగా పెట్టుబడులు
- కార్యకర్తలకు కెటిఆర్ భరోసా

వికారాబాద్,జూన్ 25 మహాప్రభ

వచ్చే ఐదేళ్లు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్యకర్తల బాగోగులు, ప్రజల సంక్షేమం రెండింటిని బ్యాలెన్స్‌గా నడిపించే బాధ్యత నాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసానిచ్చారు. 2028లో మీ అందరి దయతో కేసీఆర్ ముఖ్యమంత్రి అయితరు.. అయిన తర్వాత నేను బాధ్యత తీసుకుంటా..అన్నారు. మీకు రావాల్సిన పదవులు.. జరుగాల్సిన లాభం. మీకు కోరుకునే గౌరవం వచ్చే విధంగా చేసే బాధ్యత నాది. గతం మరిచిపోండి.. చిన్నచిన్నపొరపాట్లు జరిగి ఉండొచ్చు. ఇక్కడ ఉద్యమంలో పనిచేసిన బిడ్డలు కూడా ఉన్నారు. వాళ్లకు కూడా అయ్యో మాకు జరుగాల్సిన న్యాయం జరుగలేదనే భావన ఉండొచ్చు. నేను వారందని ప్రార్థిస్తున్నానని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్ శిక్షణా

-మిగతా 3 లో

# తుంగభద్రకు పూర్వవైభవం

## మూడు రాష్ట్రాల రైతులకు జలభరోసా

- ఒకే వేదికపై ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, డీకే శివకుమార్
- 33 క్రెస్ట్ గేట్ల పునరుద్ధరణతో తుంగభద్ర ప్రాజెక్టుకు పూర్వవైభవం
- నదుల అనుసంధానమే దేశ జల సమస్యలకు శాశ్వత పరిష్కారం : చంద్రబాబు
- ఎల్ నినో ప్రభావంతో నీటి వినియోగంలో పొదుపు అవసరం
- రాష్ట్రాలు వేరైనా రైతుల సంక్షేమమే ఉమ్మడి లక్ష్యం
- హోస్పేటలో తుంగభద్ర ప్రాజెక్టు 33 నూతన క్రెస్ట్ గేట్లను ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి:జూన్ 25 మహాప్రభ

దక్షిణ భారతదేశంలో కీలక జలవనరుల సాధక ప్రాజెక్టుగా పేరుగాంచిన తుంగభద్ర జలాశయం కొత్త గేట్లతో పునరుద్ధృతం సంధర్భముంది. కర్ణాటక రాష్ట్రంలోని విజయనగర జిల్లా హోస్పేటలో గురువారం నిర్వహించిన తుంగభద్ర ప్రాజెక్టు 33 నూతన క్రెస్ట్ గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కలిసి ఈ గేట్లను లాంఛనంగా ప్రారంభించారు. మూడు రాష్ట్రాల ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్న

-మిగతా 3 లో






## భారత పౌరులకు కేంద్రం షాక్..

- భారీగా పెరగనున్న పాస్‌పోర్ట్ ధరలు..
- జూలై 1 నుంచి అమలు
- 14 ఏళ్ల తర్వాత కేంద్రం తొలిసారి నిర్ణయం
- రూ.2,500కు చేరిన 36 పేజీల సాధారణ రుసుము
- 36 పేజీల తత్కాల్ ఫీజు రూ.5,000గా ఖరారు
- డూప్లికేట్ తత్కాల్ పాస్‌పోర్ట్‌కు రూ.8,500 వరకు వసూలు


3



## చైనా సవాళ్లే లక్ష్యంగా భారత రక్షణ వ్యూహాలు

- పాకిస్తాన్ నుంచి చైనా వైపు మళ్లిన రక్షణ వ్యూహాలు
- సైన్యంలోకి 3,000 కిలోమీటర్ల పైచిలుకు శ్రేణి క్షిపణులు
- భారత్ వద్ద 24 'అగ్ని-5' ఖండాంతర క్షిపణులు: సిప్రి
- రికార్డు స్థాయిలో రూ.1.78 లక్షల కోట్లకు రక్షణ ఉత్పాదన
- అధునాతన డ్రోన్లు, సాంకేతిక బదిలీపై ప్రత్యేక దృష్టి

3



## అమెరికా-ఇరాన్ దౌత్య చర్చలు సఫలం

- సురక్షితంగా సరిహద్దులు దాటిన 30 భారత నౌకలు
- క్యూ లైన్‌లో వేచి ఉన్న మరో 26 షిప్‌లు
- మూడు నౌకల్లో ఇంధనం.. పదింటిలో ఎరువుల లోడ్
- తమిళనాడు, కేరళ తీరాలకు చేరిన గ్యాస్ ట్యాంకర్లు
- సాఫీగా సాగనున్న ముడిచమురు, ఎల్‌పీజీ రవాణా
- కొనసాగుతున్న నౌకాదళ 'ఆపరేషన్ ఊర్జ సురక్ష'

న్యూఢిల్లీ జూన్ 25 మహాప్రభ

ప్రపంచ ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన 'హర్మూజ్ జలసంధి' లో నెలకొన్న ఉద్రిక్తతలు ఎట్టకేలకు తగ్గుముఖం పట్టాయి. అమెరికా, ఇరాన్ దేశాల మధ్య జరిగిన దౌత్యపరమైన చర్చలు సఫలం కావడంతో ఈ సముద్ర మార్గంలో నౌకల రాకపోకలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. ఈ పరిణామం మన దేశానికి పెద్ద ఊరటనిచ్చింది.

-మిగతా 3 లో

# ఉద్యోగులకు 'ప్రజా ప్రభుత్వం' బంపర్ ఆఫర్

## ఉచిత బీమా, పీఆర్సీపై సీఎం హామీ

- రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లకు ఉచిత ప్రమాద బీమా
- 14 బ్యాంకులతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు
- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింపు
- ప్రమాద బీమా కవరేజీ రూ.1 కోటి నుంచి రూ.1.5 కోట్లు
- విమాన ప్రమాద బీమా రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్లు
- పీఆర్సీ హామీని తప్పకుండా అమలు చేస్తామని సీఎం స్పష్టం

తెలంగాణ బ్యూరో: జూన్ 25 మహాప్రభ

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన సీఎం, ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమాద బీమా కల్పించేందుకు బ్యాంకులతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. సింగరేణి ఉద్యోగులకు ఒక్క రూపాయి ప్రీమియం చెల్లించకుండా రూ.1 కోటి ప్రమాద బీమా అందించిన విధానం తనకు స్ఫూర్తినిచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రమాదవాళ్లకు మరణించిన 4గ మంది సింగరేణి కార్మికుల

-మిగతా 3 లో





## 27న భద్రాచలం దేవస్థానం అభివృద్ధి పనులకు శ్రీకారం

- ఆగమశాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి పనులు
- యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి
- అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

3

## ప్రశ్నించిన వారు దేశద్రోహులలారా?



- ప్రమాదంలో కోట్లాది మంది యువత భవిష్యత్తు
- క్షమాపణ చెప్పి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి
- ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాల్సిందిపోయి బదులుగా విమర్శిస్తోంది
- విద్యార్థుల భవిష్యత్తు కోసం నేను ఎప్పటికీ గళం విప్పుతూనే ఉంటా కేంద్ర ప్రభుత్వ తీరుపై రాహుల్ గాంధీ

3

# భారత్‌పై అభిమానం చాటుకున్న ఇటలీ ప్రధాని..

-ఢిల్లీ పర్యటనపై తన పుస్తకంలో ఆసక్తికర అంశాలు



**న్యూఢిల్లీ జూన్ 25 మహాప్రభ**
ఇటలీ ప్రధాని జార్జియా మెలోని కి భారత్ పై ఉన్న ప్రత్యేక అభిమానం మరోసారి అంతర్జాతీయంగా హాట్ టాపిక్‌గా మారింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆమెకు మెలోడీ చాక్లెట్లు కానుకగా ఇచ్చిన విజువల్స్ ఇప్పటికే సోషల్ మీడియా లో వైరల్ అయ్యాయి. తాజాగా ఆమె రాసిన సరికొత్త పుస్తకం 'జార్జియాస్ విజన్ లో భారత్ పర్యటనకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఢిల్లీ పర్యటనలో తనకు లభించిన గ్రాండ్ వెల్‌కమ్ గురించి రాస్తూ... రోడ్డుకు ఇరువైపులా తన భారీ పోస్టర్లను చూసి మురిసిపోయానని మెలోని తన కొత్త పుస్తకంలో పేర్కొన్నారు. ఆ సమయంలో తన పక్కనే ఉన్న ఇటలీ ఉప ప్రధాని ఆంటోనియో తజని తనతో మాట్లాడుతూ.. 'ఈ క్రేజ్ చూస్తుంటే మీరు గనుక ఢిల్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీచేస్తే కనీసం 10 లక్షల మెజారిటీతో గెలుస్తారు' అని చమత్కరించిన విషయాన్ని గుర్తుచేశారు. 2023లో రైసినా డైలాగ్, జీ20 సదస్సుల కోసం రెండుసార్లు భారత్‌లో పర్యటించిన మెలోని.. 'అడుగడుగునా నా ఫొటోలతో స్వాగతం పలికిన భారత్‌కు థాంక్స్' అంటూ మన దేశంపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

# యాపిల్ యూజర్స్‌కు షాక్..

-మ్యాక్‌బుక్, ఐప్యాడ్ ధరల పెంపు



**న్యూఢిల్లీ జూన్ 25 మహాప్రభ**
ప్రముఖ టెక్ దిగ్గజం యాపిల్ తన వినియోగదారులకు భారీ షాకిచ్చింది. భారత్‌లో మ్యాక్‌బుక్, ఐప్యాడ్ ఉత్పత్తుల ధరలను భారీగా పెంచింది. కొన్ని ఎంపిక చేసిన మోడళ్లపై ఏకంగా లక్ష రూపాయల వరకు ధర పెరగడం గమనార్హం. సవరించిన ఈ కొత్త ధరలు కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌లో గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేథ కోసం పెరుగుతున్న డిమాండ్‌తో మెమొరీ, స్టోరేజ్ చిప్‌ల ధరలు అమాంతం పెరిగాయి. ఈ భారాన్ని ఇకపై భరించలేమని, అందుకే ధరలు పెంచాల్సి వస్తోందని యాపిల్ సీఈఓ టిమ్ కుక్ కొద్దిరోజుల క్రితమే సంకేతాలిచ్చారు. తాజా పెంపుతో మ్యాక్‌బుక్ ప్రో 14-అంగుళాల (ఎం5 మాక్స్ వేరియంట్) ధరపై ఏకంగా రూ. 1,00,000 పెరిగింది. బేస్ మ్యాక్‌బుక్ ప్రో 14 అంగుళాల మోడల్‌పై రూ. 70,000, మ్యాక్‌బుక్ ఎయిర్ 13 అంగుళాలపై రూ. 30,000, ఐప్యాడ్ ఎయిర్ 11 అంగుళాల మోడల్‌పై రూ. 25,000 మేర ధరలు పెరిగాయి. స్పేర్ పార్ట్స్ ధరలు ఇంత వేగంగా, ఈ స్థాయిలో పెరగడం ఎప్పుడూ చూడలేదు. ఇప్పటివరకు వినియోగదారులపై భారం పడకుండా జాగ్రత్త వహించాం, కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ధరల పెంపు అనివార్యమైంది' అని యాపిల్ సంస్థ వెల్లడించింది. దిగుమతి సుంకాల కారణంగా ఇప్పటికే భారత్‌లో అధిక ధరలు చెల్లిస్తున్న వినియోగదారులకు ఈ పెంపు మరింత భారంగా మారనుంది. ముఖ్యంగా విద్యార్థులు, నిపుణులు, కొత్తగా యాపిల్ ఉత్పత్తులను కొనుగోలు చేయాలనుకునే వారిపై ఇది తీవ్ర ప్రభావం చూపనుంది. భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా యాపిల్ తన ఉత్పత్తుల ధరలను పెంచింది. మ్యాక్‌బుక్, ఐప్యాడ్‌లతోపాటు హోమ్‌పాడ్, యాపిల్ టీవీ ధరలను కూడా కంపెనీ సవరించింది.

# పౌరసత్వానికి పాస్‌పోర్ట్ ధ్రువీకరణ కాదు..

విదేశాంగ శాఖ స్పష్టం



**న్యూఢిల్లీ జూన్ 25 మహాప్రభ**
: పాస్‌పోర్ట్ అనేది కేవలం అంతర్జాతీయ ప్రయాణాల కోసం జారీచేసే పత్రం మాత్రమేనని, అది పౌరసత్వాన్ని ధృవీకరించే నిరూపణ పత్రం కాదని విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఈఏ) స్పష్టం చేసింది. భారత పౌరులకు మాత్రమే పాస్‌పోర్టును జారీ చేసినప్పటికీ, అది పౌరసత్వాన్ని నిర్ధారించే పత్రం కాదని పేర్కొన్నది. 'పాస్‌పోర్ట్ సేవా దివస్' సందర్భంగా విదేశాంగ శాఖ జారీచేసిన ఈ ప్రకటన మరోమారు దేశంలో పౌరసత్వానికి కచ్చితమైన ఆధారాలు ఏవనే అంశంపై చర్చకు దారితీసింది. ఈ ప్రకటనలో పాస్‌పోర్ట్ అనేది అంతర్జాతీయ ప్రయాణాలను సులభతరం చేయడం కోసం ప్రభుత్వం జారీ చేసే ప్రాథమిక ప్రయాణ పత్రం మాత్రమేనని తెలియజేసింది. ఇది భారత ప్రభుత్వ ఆస్తి అని, దానిని ప్రభుత్వం ఆదేశించినప్పుడు తిరిగి అప్పగించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. కాగా ఇటీవల సుప్రీంకోర్టు 'ఆధార్' అనేది పౌరసత్వానికి కచ్చితమైన నిరూపణ కాదని, అది కేవలం గుర్తింపు పత్రమేనని తెలిపింది. దాంతో దేశంలో పౌరసత్వానికి సరైన ఆధారం ఏమిటంటూ పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

# జమ్మూ కాశ్మీర్‌లో భూకంపం



**హైదరాబాద్ జూన్ 25 మహాప్రభ**
జమ్మూ కాశ్మీర్ పరిధిలో గురువారం స్వల్ప భూకంపం సంభవించింది. లోయలోని పుల్వామా, పహల్గాం పరిసర ప్రాంతాల్లో భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అధికారిక భూకంప మ్యాపింగ్ డేటా ప్రకారం.. ఈ భూకంపం రిక్టర్ స్కేలుపై 3.5 తీవ్రతతో నమోదైంది. గురువారం తెల్లవారుజామున 02:36:49 గంటల సమయంలో ఈ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి.

# భారత్-బంగ్లాదేశ్ మధ్య టూరిస్ట్ వీసా సేవలు ప్రారంభం..

రెండేళ్ల తర్వాత బంగ్లాదేశీయులకు అనుమతి



**న్యూఢిల్లీ జూన్ 25 మహాప్రభ**
ఇటీవలి కాలంలో భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు కాస్త బలపడుతున్నాయి. ఇరు దేశాల మధ్య ఇటీవలే దౌత్య సేవలు ప్రారంభమయ్యాయి. రాయబార కార్యాలయాలు రెండు దేశాల్లో పని చేస్తున్నాయి. ఈ అంశంలో తాజాగా మరో ముందడుగు పడింది. రెండు దేశాల మధ్య టూరిస్ట్ వీసా సేవలు ప్రారంభం కానున్నాయి. దాదాపు రెండేళ్ల తర్వాత ఈ సేవలు ప్రారంభమవుతుండటం విశేషం. ఈ విషయాన్ని బంగ్లాలో భారత రాయబారి దినేష్ త్రివేది వెల్లడించారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని వీసా జారీ కేంద్రాన్ని సందర్శించిన ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ నెల 28 నుంచి టూరిస్ట్ వీసా సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీని ద్వారా బంగ్లాదేశ్ నుంచి ఇండియా రావాలనుకునే వారికి భారత పర్యాటక వీసాలు జారీ అవుతాయి. అలాగే, అనారోగ్యంతో బాధపడుతున్న బంగ్లా పౌరులు ఇండియాలో వైద్యం చేయించుకోవాలి అనుకుంటే.. మానవతా కోణంలో స్పందించి ఇండియాకు మెడికల్ వీసాలు కూడా జారీ చేస్తామని దినేష్ త్రివేది తెలిపారు. వీసాల జారీకి బంగ్లాలో ఐదు కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. అవి ఢాకా, రాజ్‌షాహి, ఛిట్టగాంగ్, సిల్హెట్, ఖుల్నా. కొంతకాలంగా ఇండియా, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. 2024లో అక్కడి ఇందిరా గాంధీ కల్చరల్ సెంటర్‌ను ధ్వంసం చేయడం నుంచి, భారత వీసా జారీ కేంద్రాలపై దాడులు వంటి కారణాలతో 2024 నుంచి వీసాల జారీ నిలిచిపోయింది. అప్పటి బంగ్లా పాలకుడు యూనస్ అనుసరించిన వైఖరి కూడా ఇందుకు కారణం. ఇదే సమయంలో అక్కడ హిందువులపై దాడులు, బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఆశ్రయమివ్వడం వంటివి రెండు దేశాల మధ్య దూరాన్ని మరింత పెంచాయి. అయితే, ఇటీవల బంగ్లాలో జరిగిన ఎన్నికల్లో విజయం అనంతరం గత ఫిబ్రవరిలో తారిఖ్ రెహమాన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక ఇరు దేశాల మధ్య సంబంధాలు నెమ్మదిగా బలపడుతున్నాయి. దీనిలో భాగంగా రెండు దేశాల మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలు మెరుగయ్యాయి. తాజాగా వీసా జారీని కూడా ఇండియా ప్రారంభించింది.

# రాహుల్ గాంధీపై శివరాజ్‌సింగ్ తనయుడు పరువునష్టం దావా..


-వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తూ కోర్టులో రాహుల్ పిటిషన్



**న్యూఢిల్లీ జూన్ 25 మహాప్రభ**
కాంగ్రెస్ సీనియర్ లీడర్, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ క్షమాపణలకు అంగీకరించారు. గతంలో మాజీ సీఎం, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ తనయుడు కార్తికేయ సింగ్‌పై తాను చేసిన వ్యాఖ్యలకు విచారం వ్యక్తం చేస్తున్నట్లు కోర్టుకు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలివి. గతంలో పనామా పత్రాలకు సంబంధించి వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై రాహుల్ గాంధీ అప్పట్లో మాట్లాడారు. 2018లో, మధ్యప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల సందర్భంగా ఝబ్వాలో నిర్వహించిన ఒక ర్యాలీలో రాహుల్ గాంధీ మాట్లాడారు. పనామా పత్రాలకు, శివరాజ్ సింగ్ చౌహాన్ తనయుడు కార్తికేయ సింగ్‌కు సంబంధం ఉందని ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీపై కార్తికేయ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలతో తన పరువుకు నష్టం కలిగిందని, అనవసరంగా, ఆధారాలు లేకుండా తన పేరు ప్రస్తావించారని కార్తికేయ సింగ్ అన్నారు. దీంతో రాహుల్ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీపై కార్తికేయ సింగ్.. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ కోర్టులో పరువునష్టం దావా దాఖలు చేశారు. దీనిపై విచారించిన కోర్టు రాహుల్ వ్యాఖ్యల్ని తప్పుబట్టింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. క్షమాపణలు చెప్పేందుకు అంగీకరించారు. తాను చేసిన వ్యాఖ్యలు కార్తికేయను ఉద్దేశించినవి కావన్నారు. తన వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తున్నట్లు రాహుల్ తెలిపారు. ఈ కేసు తదుపరి విచారణ జస్టిస్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ నేపథ్యంలో హైకోర్టులో సమర్పించిన వివరాల్ని భోపాల్ కోర్టుకు అందించారు. గతంలోనే ఈ కేసు విచారణ కోసం కోర్టు రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించింది. ఆయన తరఫున న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపించారు.

# పైథాన్ బ్రీడర్‌ను పట్టించిన కరెంటు బిల్లు..


300కు పైగా కొండచిలువలు స్వాధీనం



**న్యూఢిల్లీ జూన్ 25 మహాప్రభ**
చైనాలో ఓ వ్యక్తి ఇంటి నుంచి సుమారు 300కుపైగా కొండచిలువల(గాప్త్రశీఅం)ను స్వాధీనం చేసుకున్నారు. అతను పైథాన్ సర్పాలను బ్రీడింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఆ ఘటనకు చెందిన వివరాలు ఇలా ఉన్నాయి. జీజియాంగ్ ప్రావిన్సులో ఉన్న తైజావూ లో పోలీసులు ఓ ఇంటిని రెయిడ్ చేశారు. ఆ ఇంట్లో వాళ్లకు 309 పైథాన్ సర్పాలు చిక్కాయి. ప్లాస్టిక్ బాటిళ్లలో వాటిని అన్ని రూముల్లో పెట్టాడతను. అయితే ఆ ఇంటికి సమీపంలో ఉన్న ఓ కొండల్లో తొలుత ఓ వ్యక్తి అరుదైన కొండచిలువ సర్పాన్ని గుర్తించాడు. దీంతో ఆ విషయాన్ని అతను స్థానిక అధికారులకు తెలియజేశాడు. అయితే అరుదైన ఆ జాతి సర్పాలను చైనా చట్టాల ప్రకారం నిషేధిస్తారు. కానీ ఆ పైథాన్ సర్పం కనబడడం వల్ల.. సరీసృపాల నిపుణులు దాని గురించి ఆరా తీశారు. ఎవరో ఒకరు ఆ ప్రాంతంలో వాటిని పెంచుతున్నట్లు అనుమానించారు. ఇక పైథాన్ నిపుణుల ప్రకారం ఆ వ్యక్తి కోసం వేట కొనసాగించారు. కొండచిలువ సర్పాలను బ్రీడింగ్ చేయాలంటే కనీసం 20 నుంచి 30 డిగ్రీల ఉష్ణోగ్రత కావాల్సి ఉంటుంది. అయితే ఆ టిప్ సాయంతో ఆ సర్పాలను పెంచి పోషిస్తున్న వ్యక్తిని పట్టేశారు. ఆ ప్రాంతంలో విద్యుత్తు బిల్లు అధికంగా వస్తున్న వ్యక్తి ఇంటిపై నిఘా పెట్టి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అతని ఇంటికి వెళ్లిన అధికారులు షాక్ తిన్నారు. ఆ వ్యక్తి పేరు గువో. అతను అవివాహితుడు. ఒంటరిగా ఇంట్లో ఉంటున్న అతను.. సుమారు 309 పైథాన్ పాములను బ్రీడింగ్ చేశాడు. 2014లో నాలుగు పాములను తెచ్చిన అతను.. బ్రీడింగ్ చేస్తూ వాటిని ఆన్‌లైన్ ద్వారా అమ్ముతున్నాడు. గువోతో పాటు మరో ఇద్దర్నీ ఈ కేసులో అరెస్టు చేశారు. సుమారు 30 మిలియన్ల యువాన్ల ఖరీదైన 436 కొండచిలువ పాములను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. చైనా చట్టాల ప్రకారం ఒకవేళ నిషేధ సర్పాన్ని అమ్మినా, బ్రీడింగ్ చేసినా వారికి అయిదేళ్ల జైలుశిక్ష విధిస్తారు. రెస్క్యూ చేసిన పాములను స్థానిక జూకు తరలించారు.

# జమ్ముకశ్మీర్‌లోని పోలీస్‌స్టేషన్‌పై సైనికుల దాడి..

40 మంది జవాన్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు..!



**న్యూఢిల్లీ జూన్ 25 మహాప్రభ**
దేశాన్ని రక్షించే సైనికులకు, స్థానిక లా అండ్ ఆర్డర్ కాపాడే పోలీసులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. జమ్మూకశ్మీర్ లోని కిష్టవార్ జిల్లాలోగల అథోలి పోలీస్ స్టేషన్‌పై కర్రలు, రాడ్లతో ఆర్మీ సిబ్బంది దాడికి తెగబడ్డారనే ఆరోపణలపై ఒక కమాండింగ్ ఆఫీసర్, మేజర్ సహా ఏకంగా 40 మంది ఆర్మీ సిబ్బందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం నేషనల్ లెవెల్లో హాట్ టాపిక్‌గా మారింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. 17 రాష్ట్రీయ రైఫిల్స్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎన్ అరుణ్ గాంధీ, మేజర్ వికాశ్ శర్మ, నయిబ్ సుబేదార్ శంకర్ గుర్కే సహా 40 మంది ఆర్మీ జవాన్లపై పోలీసులు కేసు ఫైల్ చేశారు. ప్రభుత్వ అధికారులపై దాడి చేయడం, పోలీస్ స్టేషన్ లోపలికి చొరబడి విధుల్లో ఉన్న సిబ్బందిని విచక్షణారహితంగా కొట్టడం వంటి తీవ్ర ఆరోపణలతో వీరిపై హత్యాయత్నం, పబ్లిక్ ప్రాపర్టీ ధ్వంసం చట్టాల కింద కఠినమైన లీగల్ సెక్షన్లు నమోదు చేశారు. కిష్టవార్ అసిస్టెంట్ రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ ఒక ఆర్మీ వాహనాన్ని లీగల్ రూల్స్ ప్రకారం సీజ్ చేయడమే ఈ గొడవకు అసలు కారణం. దీనిపై లోకల్ పోలీసులకు, ఆర్మీ వారికి మధ్య వాగ్వాదం జరగ్గా ఆర్మీ సిబ్బంది ముందస్తు ప్లాన్‌తో లాఠీలు, ఐరన్ రాడ్లు, సార్టింగ్ సర్వీస్ వెపన్స్‌తో స్టేషన్‌కు వచ్చి దాడి చేశారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ అటాక్‌లో డీఎస్పీ విజయ్ కుమార్ భగత్, ఎస్‌హెచ్‌వో అమృత్ కాటోచ్ సహా పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. మేజర్ వికాశ్ శర్మ అత్యంత దురుసుగా ప్రవర్తిస్తూ ఎస్‌డీపీఓపైనే భౌతిక దాడికి పాల్పడ్డారని డీఎస్పీ విజయ్ కుమార్ వెల్లడించారు. ఈ ఘటన జాతీయ స్థాయిలో చర్చనీయాంశం కావడంతో రక్షణ శాఖ అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఈ ఘటనపై దర్యాప్తుకు ఆర్మీ పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ప్రకటనలో రక్షణ శాఖ ప్రతినిధి స్పష్టంచేశారు. పోలీస్, మిలిటరీ సంయుక్త విచారణ అనంతరం తప్పు చేసిన వారిపై ఆర్మీ లీగల్ రూల్స్ ప్రకారం కఠినమైన చర్యలు ఉంటాయని ప్రకటించారు.

## గతం మర్చిపోండి.. పొరపాట్లు జరగవు

మొదటి తరువాయి

కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో లాగా చిన్నచిన్న పొరపాట్లు జరుగకుండా చూసుకుంటమని నేను మీకు మాటిస్తున్నానన్నారు. వాస్తవానికి మొత్తం ప్రభుత్వం మీద దృష్టి పెట్టినం.. పార్టీ మీద ఎక్కువ దృష్టి పెట్టలేదు. కొత్త రాష్ట్రం, కొత్త సంసారం కాబట్టి పునాది గట్టిగా పడాలి అని.. మన రాష్ట్రం నవ్వే వాళ్ళ ముందు జారిపడొద్దని.. మీకు పరిపాలన చేతనైతదా అన్నోళ్లను నోళ్లు మూయించాలే.. మంచిగా నడిపించాలని ఆలోచన చేసాం తప్ప వేరే ఆలోచన చేయలేదని అన్నారు. ఒక సైనికుడు శాంతి సమయంలో ఎంత చెమట చిందిస్తే, యుద్ధంలో అంత తక్కువ రక్తం కారుతుంది. మీ ఈ టైంలో పార్టీని బందబస్తుగా నిర్మాణం చేసుకుంటే రేపు ఎన్నికలు వచ్చినంక ఆగమాగమయ్యే బాధ తప్పుతది.. మీకు ఐడీ కార్డు వస్తది.. ఆ ఐడీ కార్డు రేపు మన ప్రభుత్వం వచ్చినంక జేబులో పెట్టుకొని పోతే ఆ ఆఫీసర్ అయినా పోలీసోడు అయినా కేసీఆర్ మనిషి వచ్చిండు పని చేయాలని మీకు గౌరవమిచ్చి పనిచేసే పరిస్థితి ఉంటది. మంచి ఐడీ కార్డు తయారుచేసి ప్రతీ కార్యకర్తకు ఇస్తం. మిమ్మల్ని రాబోయే 5 సంవత్సరాలు మాత్రం గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరుగకుండా ఉద్యమ కారులను కానీ, కార్యకర్తలను కానీ కడుపులో పెట్టుకొని చూసుకునే బాధ్యత తీసుకుంటానన్నారు.

ప్రభుత్వం లేదు.. పవర్ లేదు కానీ గర్వంగా ఎక్కడనిపిస్తుందంటే ఎమ్మెల్యే పోయినా.. ఎంపీ పోయినా.. అధికారం పోయినా ఇంతమంది సోదరులు ఇక్కడికొచ్చి మీరు చేస్తున్న ప్రకటన మామూలు ప్రకటన కాదు.. ఇది కాంగ్రెస్, బీజేపీ పార్టీ గుండెల్లో రైళ్లను ఉరికించే గొప్ప దృశ్యం ఇక్కడ కనిపిస్తుందని చేవెళ్ల సమావేశాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మీ అందరికీ తెలుసు మనకు అధికారం పోయి రెండున్నరేళ్లయింది. ఎన్నికల ముందేమో నేను గుంపు మేస్త్రీని. రియల్ ఎస్టేట్ అంటేనే రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి అంటేనే రియల్ ఎస్టేట్ అని ఫోజులు కొట్టిండు. ఇవాళ రియల్ ఎస్టేట్‌ను ఏం చేసిండు మరి.. బొంద పెట్టిండు.. వంద ఫీట్ల అడుగులో పాతిపెట్టే పని చేసిండని మండిపడ్డారు.మన ప్రభుత్వం, పెద్దలు కేసీఆర్ ఉన్నప్పుడు షాబాద్‌లో చందన్ వెల్లిలోకానీ, సీతారాంపూర్‌లో కానీ ఎకరం 30 లక్షలుండేది. కానీ అక్కడ ఇండస్ట్రియల్ పారిశ్రామిక పార్క్ తీసుకొచ్చిన తర్వాత అక్కడ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కంపెనీలు ఒక మైక్రోసాఫ్ట్, అమెజాన్ వెల్స్‌ఫన్ ఇతర కంపెనీలు తీసుకొచ్చిన తర్వాత నేడు ఎకరం 3 కోట్లకు తక్కువ షాబాద్‌లో లేని పరిస్థితి ఉంది. అదే రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత లక్షల

మంది రియల్ ఎస్టేట్ మీద ఆధారపడి పనిచేసుకునే తమ్ముళ్లు, చె÷–లలెల్లందరూ ఇవాళ దివాళా తీసే పరిస్థితి వచ్చిందన్నారు. వాస్తవేంటంటే ఎన్నికలకు ముందు ఎకరం కోటి రూపాయలు పలికింది కూడా ఇవాళ కనీసం రూ.50 లక్షలు, రూ.60 లక్షలకు కూడా కొనేందుకు ఎవరూ సిద్ధంగా లేరన్నారు. దారుణమైన పరిస్థితి ఉంది. ఎందుకీ పరిస్థితి ఉందనేది మనం ఆలోచన చేసుకోవాల్సి ఉందని కేటీఆర్ గుర్తు చేశారు.

## భారత పౌరులకు కేంద్రం షాక్..

**-భారీగా పెరగనున్న పాస్‌పోర్ట్ ధరలు..**
**- జూలై 1 నుంచి అమలు**
**-14 ఏళ్ల తర్వాత కేంద్రం తొలిసారి నిర్ణయం**
**- రూ.2,500కు చేరిన 36 పేజీల సాధారణ రుసుము**
**- 36 పేజీల తత్కాల్ ఫీజు రూ.5,000గా ఖరారు**
**- డూప్లికేట్ తత్కాల్ పాస్‌పోర్ట్‌కు రూ.8,500 వరకు వసూలు**



**న్యూఢిల్లీ**

భారత పౌరులకు కేంద్ర ప్రభుత్వం భారీ షాక్ ఇవ్వబోతుంది. పాస్‌పోర్ట్ దరఖాస్తు, జారీ ధరల్ని పెంచబోతుంది. కొత్త పాస్‌పోర్ట్ జారీ ఫీజు రూ.2,500కు పెరగనుంది. అలాగే, తత్కాల్ పాస్‌పోర్ట్ ఫీజు రూ.5,000కు చేరనుంది. ఈ నిర్ణయం జూలై 1 నుంచి అమలుకాబోతుంది. ఈ విషయాన్ని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ బుధవారం వెల్లడించింది. కొత్త ఫీజుల వివరాలతో పాస్‌పోర్ట్స్ (అమెండ్‌మెంట్) రూల్స్, 2026 పేరిట నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇక, 2012 తర్వాత కేంద్రం వీసా ఫీజులు పెంచడం ఇదే మొదటిసారి. 18 ఏళ్లు దాటిన దరఖాస్తుదారులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. కొత్త, పాత ఫీజులకు సంబంధించిన వివరాలివి. 36 పేజీల పాస్‌పోర్ట్ ఫీజు ప్రస్తుతం రూ.1,500 ఉండగా, జూలై 1 నుంచి రూ.2,500కు పెరగనుంది. ఇదే పాస్‌పోర్ట్ తత్కాల్ ఫీజు ధర రూ.3,500 ఉండగా, ఇకపై దీని ధర రూ.5,000కు పెరగనుంది. అలాగే, సాధారణ విభాగం 60 పేజీల పాస్‌పోర్ట్ ధర ప్రస్తుతం రూ.2,000 ఉండగా, ఇకపై రూ.3,500కు పెరగనుంది. అలాగే, ఇదే పాస్‌పోర్ట్ తత్కాల్ ధర ప్రస్తుతం రూ.4,000 ఉండగా, ఇకపై దీని ధర రూ.6,000కు పెరగనుంది. అలాగే, పాడైపోయిన లేదా పోగొట్టుకున్న పాస్‌పోర్ట్‌ల స్థానంలో కొత్తది పొందాలన్నా అధిక ఫీజు చెల్లించాల్సిందే. తత్కాల్ ద్వారా 36 పేజీల రీప్లేస్‌మెంట్ పాస్‌పోర్ట్ ధర ప్రస్తుతం రూ.5,000 ఉండగా, ఇకపై దీని ధర రూ.7,500కు పెరగనుంది. అలాగే, 60 పేజీల తత్కాల్ పాస్‌పోర్ట్ ధర ప్రస్తుతం రూ.6,000 ఉండగా, ఇకపై దీని ధర రూ.8,500కు పెరగనుంది. 18 ఏళ్లకంటే తక్కువ వయసున్న వారి పాస్‌పోర్ట్ ఫీజు 36 పేజీలకు రూ.1,750, తత్కాల్ పథకం ద్వారా రూ.4,250గా ఉండనుంది. 8 ఏళ్లకంటే తక్కువ వయసున్న వారి పాస్‌పోర్ట్ రీప్లేస్‌మెంట్‌కు రూ.4,250, తత్కాల్ ద్వారా రూ.6,750గా నిర్ణయించింది కేంద్రం. దేశంలో ఏదైనా ఎమర్జెన్సీ సర్టిఫికెట్లు కావాలనుకుంటే ఇండియాలో ఉచితంగానే అందిస్తారు. విదేశాల్లో ఉండే భారతీయులు మాత్రం 15 డాలర్లు చెల్లించాలి. ఇండియాలో ఐడెంటిటీ సర్టిఫికెట్ ధర రూ.1,000గా ఉంటే, విదేశాలకు అయితే 50 డాలర్లు చెల్లించాలి.

## చైనా సవాళ్లే లక్ష్యంగా భారత రక్షణ వ్యూహాలు

**-పాకిస్తాన్ నుంచి చైనా వైపు మళ్లిన రక్షణ వ్యూహాలు**
**- సైన్యంలోకి 3,000 కిలోమీటర్ల పైచిలుకు శ్రేణి క్షిపణులు**
**-భారత్ వద్ద 24 'అగ్ని-5' ఖండాంతర క్షిపణులు: సిప్రి**
**-రికార్డు స్థాయిలో రూ.1.78 లక్షల కోట్లకు రక్షణ ఉత్పాదన**
**- అధునాతన డ్రోన్లు, సాంకేతిక బదిలీపై ప్రత్యేక దృష్టి**



**న్యూఢిల్లీ**

భారత సైనిక ఆధునికీకరణ కొత్త దశకు చేరుకుంటోంది. ఒకప్పుడు ప్రధానంగా పాకిస్థాన్ ను దృష్టిలో పెట్టుకుని రక్షణ వ్యూహాలను రూపొందించిన భారత్.. ఇప్పుడు చైనా నుంచి ఎదురవుతున్న సవాళ్లపై మరింత దృష్టి సారిస్తోంది. ముఖ్యంగా వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదించగల దీర్ఘశ్రేణి క్షిపణులు, అధునాతన ఆయుధ వ్యవస్థల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోంది.అంతర్జాతీయ పరిశోధనా సంస్థ SIPRI తాజా నివేదిక ప్రకారం.. చైనా సైనిక శక్తి పెరుగుతుండటం, పాక్‌తో దాని వ్యూహాత్మక భాగస్వామ్యం బలపడటం భారత్ రక్షణ ప్రణాళికలపై ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలో దూరప్రాంతాల్లోని లక్ష్యాలను కచ్చితంగా ఛేదించే సామర్థ్యాలను భారత్ వేగంగా పెంచుకుంటోంది. గతంలో సుమారు 2,000 కిలోమీటర్ల పరిధి ఉన్న అణ్వాయుధ సామర్థ్య క్షిపణులకే పరిమితమైంది. ఇప్పుడు 3,000 కిలోమీటర్లకు పైగా ప్రయాణించే క్షిపణులను సైన్యంలోకి తీసుకొస్తోంది. ఈ ఏడాది జనవరి నాటికి భారత్ వద్ద 24 అగ్ని-5 ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు ఉన్నట్లు నివేదిక పేర్కొంది. ఈ క్షిపణి సుమారు 5,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను చేరుకోగలదని అంచనా. ఆధునిక యుద్ధాల్లో డ్రోన్లు, సైబర్ దాడులు, కచ్చితమైన లక్ష్యఛేదన సామర్థ్యాల ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో భారత్ స్వదేశీ రక్షణ తయారీపై భారీగా పెట్టుబడులు పెడుతోంది. 2014-15లో రూ.46,400 కోట్లుగా ఉన్న దేశీయ రక్షణ ఉత్పత్తి విలువ.. 2024-25 నాటికి రూ.1.78 లక్షల కోట్లకు చేరుకుంది. రక్షణ ఎగుమతులు కూడా రికార్డు స్థాయిలో రూ.38,400 కోట్లకు పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా ఇటీవల చోటుచేసుకున్న యుద్ధాలు, ప్రాంతీయ ఘర్షణలు భారత్‌కు కొత్త పాఠాలు నేర్పాయని విశ్లేషకులు చెబుతున్నారు. దాంతో అధునాతన డ్రోన్లు, దీర్ఘశ్రేణి ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం బదిలీ ఆధారిత రక్షణ భాగస్వామ్యాలపై కేంద్రం మరింత దృష్టి పెడుతున్నట్లు నివేదిక పేర్కొన్నది.

## ప్రశ్నించిన వారు దేశద్రోహులారా?

**న్యూఢిల్లీ:**

ప్రశ్నపత్రాల లీకేజీలు, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ధర్మేంద్ర ప్రధాన్ నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ, దేశ యువతకు వెంటనే క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గురువారం సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో చేసిన పోస్టులో కేంద్ర ప్రభుత్వ తీరుపై రాహుల్ గాంధీ మండిపడ్డారు. దేశంలో తమ హక్కులు, నిష్పక్షపాత పరీక్షలు, సురక్షితమైన భవిష్యత్తు కోసం గళం విప్పుతున్న విద్యార్థులను కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంటోందని రాహుల్ ఆరోపించారు. అధికార అహంకారంతో వ్యవహరిస్తున్న ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించే బదులు వారినే విమర్శిస్తోందని అన్నారు. తమ గళం విప్పిన విద్యార్థులను విద్యాశాఖ మంత్రి "ఉగ్రవాదుల"గా ముద్ర వేసే స్థాయికి వెళ్లడం బాధాకరమని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా పదేపదే ప్రశ్నపత్రాల లీకేజీలు జరుగుతున్నాయని, విద్యా వ్యవస్థలోని లోపాల కారణంగా కోట్లాది మంది యువత భవిష్యత్తు ప్రమాదంలో పడిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. "ఎవరి వైఫల్యాల వల్ల ఇన్ని పేపర్ లీక్లు జరిగాయో, ఎవరి హయాంలో 20 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారో, లక్షలాది మంది యువత భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లిందో ఆలోచించండి. అలాంటి వారే ఇప్పుడు బాధిత విద్యార్థులను, వారి తరపున మాట్లాడుతున్న వారిని 'ఉగ్రవాదులు' అని ముద్ర వేస్తున్నారు" అని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇదేమీ మొదటి సారి కాదని రాహుల్ గాంధీ అన్నారు. రైతుల ఉద్యమం సమయంలో వారిని "ఆందోళన్ జీవులు", "పరాన్నజీవులు"గా పిలిచారని చెప్పారు. అంతే కాకుండా ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని "దేశద్రోహులు"గా చిత్రీకరించారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# మరణ మృదంగం

**-164 మంది దుర్మరణం, 1000కి పైగా క్షతగాత్రులు: దేశాధ్యక్షురాలు**
**-మృతుల సంఖ్య 10 వేల నుంచి లక్ష వరకు ఉండవచ్చు: యూఎస్‌జీఎస్**
**-విపత్తు జోన్‌గా మారిన లాగ్వైరా**
**-ఆపన్న హస్తం అందించిన అంతర్జాతీయ సమాజం**
**-ముందుగానే హెచ్చరించిన గూగుల్**



కరాకస్

దక్షిణ అమెరికా దేశమైన వెనెజువెలాలో బుధవారం సాయంత్రం సంభవించిన జంట భూకంపాలు పెను విషాదాన్ని నింపాయి. ఈ ఘోర విపత్తులో ఇప్పటి వరకు 164 మంది మృతి చెందగా, 971 మంది గాయపడినట్లు దేశ తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ తెలిపారు. భూకంపాల ధాటికి తీర ప్రాంత రాష్ట్రమైన 'లాగ్వైరా' తీవ్రంగా నష్టపోవడంతో ఆ ప్రాంతాన్ని విపత్తు వలయంగా ప్రకటించారు. శిథిలాల కింద చిక్కుకున్నవారిని రక్షించేందుకు 500కు పైగా సహాయక సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు. జాతీయ సెలవు దినం కావడంతోడ ఈ విపత్తులో మృతుల సంఖ్య 10 వేల నుంచి లక్ష వరకూ ఉండవచ్చని యూఎస్ జియోలాజికల్ సర్వే అంచనా వేసింది. జూన్ 24 వెనెజువెలా జాతీయ సెలవు దినం కావడంతో ఎక్కువ మంది ఇండ్లలోనే ఉన్నారు. ఇది ప్రాణనష్టం అధికంగా జరగడానికి కారణం కావచ్చని అధికారులు అంటున్నారు.

**భారీగా ఆర్థిక నష్టం**

యూఎస్ జియోలాజికల్ సర్వే(యూఎస్‌జీఎస్) ప్రాథమిక నమూనా అంచనాల ప్రకారం ఈ భూకంపం కారణంగా 100 బిలియన్ డాలర్ల వరకూ భారీ ఆర్థిక నష్టం వాటిల్లే అవకాశం ఉంది. వెనెజువెలాకు అంతర్జాతీయ సమాజం నుంచి సహాయం అందుతోంది.

**మూడు ఖండాలను వణికించిన నాలుగు భూకంపాలు**

వెనెజువెలా, జపాన్, కాలిఫోర్నియా, భారత్, నేపాల్‌లో కొద్ది గంటల వ్యవధిలోనే భూకంపాలు సంభవించాయి. ఈ భూకంపాల మధ్య సంబంధం లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. వేల కిలోమీటర్ల దూరంలో, పూర్తిగా భిన్నమైన టెక్టోనిక్ (భూ ఫలకాల) అమరికల్లో సంభవించాయి.

**కశ్మీర్‌లోనూ స్వల్ప భూకంపం**

గురువారం జమ్ము కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో 3.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం సంభవించలేదు.

**ముందుగానే గూగుల్ హెచ్చరిక**

వెనెజువెలాలో భూకంపానికి ముందే లక్షలాది మంది మొబైల్ ఫోన్లకు అప్రమత్తత సందేశం వచ్చింది. భూకంపం ప్రారంభ సంకేతాలను వేగంగా గుర్తించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేసింది. భూమిలో వచ్చే స్వల్ప కదలికలను కూడా గుర్తించగల 'మోషన్ సెన్సార్లు' కలిగిన ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ల ఆధారంగా ఈ సాంకేతికత పనిచేస్తుంది.

# తుంగభద్రకు పూర్వవైభవం

మొదటి తరువాయి

ఈ కార్యక్రమంలో సందర్భి వాతావరణంలో సాగింది. కార్యక్రమానికి ముందు కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ మూడు రాష్ట్రాల ప్రభుత్వాలనేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి జలవనరుల వినియోగం, అంతర్రాష్ట్ర నదీ జలాల సమస్యలు, భవిష్యత్ ప్రాజెక్టులపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ప్రాజెక్టు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో 17వ గేటును 19వ గేటును చంద్రబాబు నాయుడు, 20వ గేటును రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తుంగభద్ర ప్రాజెక్టు మూడు రాష్ట్రాల లక్షలాది మంది రైతులు, ప్రజలకు జీవనాధారంగా నిలుస్తోందన్నారు. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల సాగు, తాగునీటి అవసరాలు ఈ ప్రాజెక్టు దశల్యాణాగా తీరుస్తోందని గుర్తు చేశారు. తుంగభద్ర లేకపోతే రాయలసీమ తీవ్ర జల సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వచ్చేదని పేర్కొన్నారు. 2024 ఆగస్టులో వరదల కారణంగా తుంగభద్ర ప్రాజెక్టు స్పిల్‌వేలోని 19వ గేటు కొట్టుకుపోయినప్పుడు అల్పసర వర్షంతో నీటి వృధాను జరికెట్టుచ్చాని చంద్రబాబు తెలిపారు. సీనియర్ ఇంజనీర్ కృష్ణయ్య నాయుడు నేతృత్వంలో స్టిల్‌వేక్ గేట్ ఏర్పాటు చేసి జలాశయాన్ని రక్షించామని గుర్తు చేశారు. అనంతం నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ సూచన మేరకు 33 పాత గేట్లను పూర్తిగా తొలగించి కొత్త గేట్లను అమర్చామని చెప్పారు. కేవలం ఆరు నెలల్లో ఈ భారీ పనిని పూర్తి చేసిన ఇంజనీర్లు, అధికారులు, సిబ్బందిని అభినందించారు. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో మూడు రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఒకే వేదికపై సమావేశం కావడం చారిత్రాత్మకమని చంద్రబాబు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలను మాత్రమే కాకుండా మధ్య రాష్ట్ర నదులను కూడా అనుసంధానం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రైతులు ప్రజాయు, భవిష్యత్ జల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. తుంగభద్ర నది ధార్మిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను ప్రస్తావించిన సీఎం, విజయనగర సామ్రాజ్యానికి ఈ నది సహజ రక్షణ కవచంగా నిలుస్తోందన్నారు. హంపీ విరూపాక్ష ఆలయం, జోగులాంబ క్షేత్రం, రాఘవేంద్ర స్వామి మఠం వంటి పుణ్యక్షేత్రాలు ఈ నదీ తీరానే అభివృద్ధి చెందాయని చెప్పారు. "గంగా స్నానం - గంగా స్నానం" అనే సామెత ఈ నది పవిత్రతను నిదర్శనమని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా జలవనరుల సమర్థ వినియోగానికి నదుల అనుసంధానం అత్యవసరమని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోంది, వన్ నేషన్-వన్ గ్రిడ్, టెలికాం, జాతీయ రహదారి నెట్‌వర్క్‌ల మాదిరిగానే నదుల అనుసంధానం కూడా దేశ భవిష్యత్తుకు కీలకమని పేర్కొన్నారు. గంగా-కావేరి నదులను అనుసంధానం చేస్తే భారత మరింత శక్తివంతమైన దేశంగా ఎదుగుతుందని అభిప్రాయపడ్డారు. కెన్-బేత్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు ఉత్తర భారతదేశంలో విజయవంతంగా అమలవుతోందని గుర్తుచేసిన చంద్రబాబు, గోదావరి-కావేరి అనుసంధానాన్ని జాతీయ ప్రాజెక్టుగా చేపట్టాలని కేంద్రాన్ని కోరారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు శాశ్వత ప్రయోజనాలు చేకూరతాయని చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పరం, పాలమూరు ప్రాంతాల సమస్యలకు 33 గేట్ల పునరుద్ధరణ పరిష్కారం చూపుతోందని అన్నారు. బళ్లారి, కర్నూలు, అనంతపురం, పాలమూరు ప్రాంతాల రైతులకై ఇది ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ నాయకత్వంలో మూడు రాష్ట్రాలు సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ మాట్లాడుతూ 73 ఏళ్ల క్రితం నిర్మించిన తుంగభద్ర ప్రాజెక్టు ఇప్పటికీ బలంగా నిలబడడం గొప్ప విషయమన్నారు. ఒక గేటు దెబ్బతినడంతో మొత్తం గేట్లను ఆధునిక సాంకేతికతతో మార్చాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. గుజరాత్‌లో సర్వధ జలాలతో నదుల అనుసంధానం విజయవంతంగా అమలవుతోంది, అదే విధంగా దేశంలోని ఇతర ప్రాంతాల్లో కూడా నదుల అనుసంధానాలను చేపడుతున్నామని తెలిపారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో భారీ స్థాయిలో నదుల అనుసంధాన ప్రాజెక్టులు కొనసాగుతాయని వెల్లడించారు. ఎల్ నినో ప్రభావంతో తుంగభద్ర, అల్పస్థ జలాశయాల ఎగువ ప్రాంతాల నుంచి నీటి ప్రవాహాలు తగ్గిపోతున్నాయని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నీటి కొరతను ఎదుర్కోవాలంటే జల వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం రాష్ట్రాల మధ్య అనుసంధానాన్ని వేగవంతం చేయాలని ఆయన ప్రతిపాదించారు. "రాష్ట్రాలు ఏవైనా మనం వేరైనా దేశంగా ఒక్కటే, రైతుల సంక్షేమం కోసం రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేద్దాం" అని పిలుపునిచ్చిన చంద్రబాబు, హోస్పేట సమావేశం దక్షిణభారత జలశక్తికి చరిత్రలో ఒక మెట్టు పైలరుగా నిలుస్తుందని పేర్కొన్నారు. తుంగభద్ర గేట్ల పునరుద్ధరణతో మూడు రాష్ట్రాల రైతులు కొత్త భరోసా లభించిందని, భవిష్యత్తు తరాలకు జల భద్రతను అందించే దిశగా ఇది కీలక అడుగుగా నిలుస్తుందని అన్నారు.

### ఉద్యోగులకు 'ప్రజా ప్రభుత్వం'

# బంపర్ ఆఫర్

మొదటి తరువాయి

కుటుంబాలకు బీమా సొమ్ము అందజేయడం ద్వారా ఈ పథకం విజయవంతమైందని చెప్పారు. ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. "ఉద్యోగుల భద్రత యజమాని. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే మీకు యజమాని" అని పేర్కొన్నారు. ప్రమాద బీమా ఉద్యోగుల కుటుంబాలకు ధైర్యం, భరోసా ఇస్తుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ, "నేను ఏది నాటితేనే నేను గుడ్డ వేస్తానో, ఈ గుండే నా ఇల్లు, ఈ గుండే నా ప్రతిష్ట" అని వ్యాఖ్యానించారు. తన వోటా మీనా ఉద్యోగులకు ఎప్పటికీ 'రెవెంటుగా'నే ఉంటానని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో తెలంగాణను ఆర్థిక ఇబ్బందుల ఉచ్చులోకి ఆలోచించిన సీఎం, ప్రస్తుతం ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రతి నెల మొదటి తేదీన ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. జూలై డిక్లేర్డ్ డెఫిసిట్‌ను విడుదల చేసాక విడుదల చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదాయం పెంచడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని పేర్కొన్న సీఎం, రోజు అదనంగా ఒక గంట పని చేసి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. అక్రమాలను అరికడితే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందని, ఆ ఆదాయాన్ని ఉద్యోగుల జీతభత్యాల కోసం వినియోగిస్తామని చెప్పారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడుతూ పెట్టుబడులను ఆకర్షించడంలో ఉద్యోగుల సహకారం అనవసరమని ఆయన పిలుపునిచ్చారు.

**తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ హర్షం:**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు ఆర్థిక భద్రత కల్పించేలా వివిధ బ్యాంకులతో అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ ఎన్జీవోస్, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీజీజెఏసీ) హర్షించింది. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం ఉద్యోగ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని టీజీజెఏసీ చైర్మన్ మాటం జగదీశ్వర్, సెక్రటరీ బందెల విజాఘ శ్రీనివాసరావు కొనియాడారు. 14 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల కుటుంబాలకు ఇది గొప్ప భరోసా అని ముఖ్యమంత్రికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**మీ సమస్యల పరిష్కార బాధ్యత నాదే:**

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వ సానుకూల దృక్పథాన్ని స్పష్టం చేశారు. "రాష్ట్ర ప్రభుత్వం అనేది ఒక ట్రస్ట్ లాంటిది. ప్రభుత్వ ఉద్యోగుల సేవ నేను సహా మీలోనే మద్దతుగా కుటుంబం నుంచే వస్తుంది. మీ సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వమే యజమాని. వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత నాదే. మనమంతా ప్రజా సేవకులం. మీ పాత్ర, నా పాత్ర లేదు నావచ్చి కానీ, ప్రజలకు సేవ చేయడమే మనందరి లక్ష్యం" అని సీఎం దిశానిర్దేశం చేశారు. అధికారులు, ఉద్యోగులు తను 'సార్' అని పిలవడం కంటే రేవంత్ అన్నా అని పిలిస్తే తనకు ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. సింగరేణి కాలేజీలో ఈ బీమా పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడు కొందరు అసమ్మతితో ఉన్నారని సీఎం గుర్తుచేశారు. కానీ దురదృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన 45 మంది కార్మికుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం అందించి ఆదుకున్నామని వివరించారు. "ప్రభుత్వం మారినప్పుడు కేవలం 15 మంది మంత్రులు మాత్రమే మారారు. పాలనా యంత్రాంగం, ఉద్యోగులంతా పాతవారే ఉంటారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీజీజెఏసీ నేత పిలురు శ్రీనివాసరావు ఇద్దరూ ఖమ్మం జిల్లా వారే.. మంత్రి పొన్నం ప్రభాకర్, జగదీశ్వర్, కరీంనగర్ మిత్రులు. మీ అందరినీ సమన్వయం చేసి ఒక 'గుంపు మేస్త్రీ' మాత్రమే నేను" అని ముఖ్యమంత్రి ఆత్మీయంగా పేర్కొన్నారు.


## అమెరికా-ఇరాన్ దౌత్య చర్చలు సఫలం

మొదటి తరువాయి

భారత్ కు చెందిన 30 నౌకలు ఇప్పటికే సురక్షితంగా హర్మూజ్ జలసంధిని దాటాయి. మరో 26 నౌకలు ప్రయాణ అనుమతి కోసం క్యూలైన్‌లో వేచి ఉన్నాయి. భారత షిప్పింగ్ మంత్రిత్వ శాఖ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి.పర్షియన్ గల్ఫ్ ప్రాంతం నుంచి వచ్చే ముడిచమురు, ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ), వ్యవసాయానికి అవసరమైన ఎరువుల సరఫరా కోసం భారతదేశం ప్రధానంగా ఈ మార్గంపైనే ఆధారపడుతుంది. తాజా పరిణామాలతో దేశంలో ఇంధన భద్రతకు ఉన్న ముప్పు తప్పినట్లయింది. ఇటీవలి ప్రాంతీయ ఘర్షణల కారణంగా ఇరాన్ ఈ జలసంధిపై పట్టు బిగించి, నౌకల రాకపోకలను అడ్డుకోవడంతో వందలాది నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోనే నిలిచిపోయాయి. అయితే అమెరికా-ఇరాన్ ఒప్పందం ప్రకారం ప్రస్తుతం రాకపోకలను క్రమంగా పునరుద్ధరిస్తున్నారు. ఇంకా వేచి ఉన్న 26 భారతీయ నౌకల్లో 3 నౌకలు ఇంధన లోడుతో, 10 నౌకలు ఎరువులతో, మిగిలిన 13 నౌకలు ఇతర నిత్యావసర వస్తువులతో ప్రయాణానికి సిద్ధంగా ఉన్నాయి.ఇప్పటికే అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీకి చెందిన రెండు భారీ ఎల్ఎన్‌జీ ట్యాంకర్లు సురక్షితంగా ప్రయాణించి తమిళనాడులోని ఎన్నూర్, కేరళలోని కొచ్చి టెర్మినల్స్‌కు గ్యాస్ చేరవేశాయి. హర్మూజ్ జలసంధి ద్వారా రవాణా సాఫీగా సాగితే దేశంలో ఇంధన ధరలు స్థిరపడతాయని, ఎరువుల కొరత తీరి వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు. అయితే యుద్ధం ముగిసినప్పటికీ బీమా ఖర్చులు పెరగడం, సముద్రంలో మైన్ల తొలగింపు వంటి సవాళ్లు ఉన్నందున రవాణా పూర్వస్థితికి రావడానికి మరికొన్ని వారాల సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం భారత ప్రభుత్వం తన నౌకాదళం ద్వారా 'ఆపరేషన్ ఊర్జా సురక్ష'ను నిర్వహిస్తూ, భారతీయ నౌకలకు రక్షణ కల్పిస్తూ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తోంది.

## 27న భద్రాచలం దేవస్థానం అభివృద్ధి పనులకు శ్రీకారం

**ఆగమశాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి పనులు**
**యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి**
**అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం**



హైదరాబాద్,

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, దక్షిణ అయోధ్యగా ఖ్యాతి గాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు ఈ నెల 27వ తేదీన శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, భద్రాచలం ఆలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆగమశాస్త్ర నియమాలను కచ్చితంగా పాటిస్తూ ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. భద్రాచలం ఆలయ వైభవం, ఆధ్యాత్మికతకు ఎటువంటి భంగం కలగకుండా, సంప్రదాయ శిల్పకళను ప్రతిబింబించేలా రాతి నిర్మాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. రాబోయే రెండు వందల సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ తరాలకు కూడా ఆదర్శంగా నిలిచే విధంగా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సంకల్పించారని ఈ మేరకు ఈ నెల 27వ తేదీన ఆలయ పునరుద్ధరణ పనులను అధికారికంగా ప్రారంభించాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోనే పనులు పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆలయ పునరుద్ధరణ పనులకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 351 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వచ్చే శ్రీరామ నవమి నాటికి నిర్దేశించిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి ముందస్తుగానే పనుల విభజన చేసుకొని సమతరంగా అన్ని పనులు చేపట్టాలని సూచించారు.

# సంపాదకీయం

## ఇరాన్‌తో ఆయిల్ డీల్‌కు మళ్లీ అవకాశం !



ప్రపంచం బాగుండాలంటే ముందు ట్రంప్ దూకుడుకు అక్కడి పార్లమెంట్ కళ్లెం వేయాలి. ఇరాన్‌పై ఇంకా ఆంక్షలు విధించడం, బెదిరించడం వంటివి చేయకుండా చూసుకోవాలి. ఎందుకంటే ఒక్క ట్రంప్ కారణంగా ప్రపంచం యావత్తూ అతాలకుతలం అయ్యింది. సునీమా వచ్చినంత పనయ్యింది. మళ్లీ కోలుకోవడమెలా అన్న సందిగ్ధంలో ప్రపంచ దేశాలు ఉన్నాయి. అన్ని దేశాల ఆర్థిక స్థితి దిగజారింది. ముఖ్యంగా భారత్ లాంటి అనేక దేవాల్లో ఆర్థిక సంక్షోభం నెలకొంది. ఈ క్రమంలో ఇరాన్‌ను తన మానా తను బతికేలా చూడాలి. ట్రంప్ ఇక తన దేశ పురోగతికి సమయం కేటాయిస్తే చాలు. హర్మూజ్ తెరుచుకోవడం, చమురు ధరలు దిగిరావడం అన్నది ఊరటనిచ్చే అంశం. ముఖ్యంగా భారత్‌కు పెద్ద ఊరట అని చెప్పాలి. అలాగే భారత్ ఎవరి వద్ద చమురు కొనాలో వద్దో అన్నది అమెరికాకు సంబంధించిన వ్యవహారం కాదు. భారత్ ఎవరితో వాణిజ్యం చేయాలో చేస్తుంది. ఎవరితో చమురు డీల్ చేసుకోవాలో చేసుకుంటుంది. అంతేగానీ వేలుపెట్టాలని ఇక ట్రంప్ చేడడం మానుకోవాలి. ట్రంప్ తీరువల్ల అమెరికా ఇప్పటికీ పీకల్లోతు ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయింది. అక్కడా చమురు ధరలు పెరిగాయి. నిరుద్యోగం పెరిగింది. అక్కడున్న వారిని వెళ్లగొట్టే ప్రయత్నంలో తీసుకుంటున్న నిర్ణయాలు ప్రణసంకటంగా మారాయి. ముఖ్యంగా భారతీయ టెక్కీలకు ఇదొక సమస్యగా మారింది. ఇకపోతే చమురు ధరలు దిగిరావడం, మళ్లీ హర్మోజ్ తెరుచుకోవడం తో ఇక స్వేచ్ఛా వాణిజ్యానికి అవకాశం వచ్చింది. దీనిపై అటు ట్రంప్ కానీ, ఇటు ఇరాన్ కానీ పేచీలు లేకుండా చూసుకోవాలి. పశ్చిమాసియాలో యుద్ధం ముగియడంతో పాటు ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలను సడలించడం వంటి కారణాలతో క్రూడాయిల్ ధరలు దిగొస్తున్నాయి.అటు బంగారం, వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో భారత్-ఇరాన్ మధ్య ఇంధన రంగంలో మళ్లీ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇరాన్ చమురు మంత్రి మొహ్సెన్ పక్‌నెజాద్ ఈ వారం భారత పెట్రోలియం మరియు సహజ వాయు మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశం కానున్న నేపథ్యంలో, భారత్‌కు ఇరాన్ నుంచి ముడి చమురు సరఫరాల భవిష్యత్తుపై ఆసక్తి నెలకొంది. దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత ఈ ఏడాది ప్రారంభంలో పరిమిత స్థాయిలో ఇరాన్ చమురు దిగుమతులు తిరిగి ప్రారంభమయ్యాయి. అమెరికా ఆంక్షలకు ముందు భారత్‌కు ప్రధాన ముడి చమురు సరఫరాదారుల్లో ఇరాన్ ఒకటి. ముఖ్యంగా తక్కువ ధరలు, అనుకూల క్రెడిట్ సౌకర్యాలు, భారత రిఫైనరీలకు అనువైన నాణ్యత కారణంగా ఇరాన్ చమురుకు మంచి డిమాండ్ ఉండేది. భారత్-ఇరాన్ మధ్య జరగనున్న తాజా చర్చలు ఇంధన రంగంలో కొత్త అవకాశాలకు దారితీయవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే పూర్తి స్థాయిలో ఇరాన్ చమురు దిగుమతులు పునరుద్ధరించబడేందుకు ఇంకా సమయం పట్టే అవకాశం ఉందని, భవిష్యత్ కొనుగోళ్లు వాణిజ్య ప్రయోజనాలు, అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు మరియు ఆంక్షల పరిస్థితులపై ఆధారపడి ఉంటాయని విశ్లేషకులు చెబుతున్నారు. 2015లో భారత్ సుమారు 11 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడి చమురును ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. అది దేశ మొత్తం చమురు దిగుమతుల్లో 6 శాతం వాటాను కలిగి ఉంది. 2016లో ఈ దిగుమతులు 14 ఎంఎంటీలకు చేరి వాటా 6.7 శాతానికి పెరిగింది. అయితే, 2017లో ఇరాన్ నుంచి దిగుమతులు భారీగా పెరిగాయి. ఆ ఏడాది భారత్ 27 ఎంఎంటీల చమురును కొనుగోలు చేయగా, దేశ మొత్తం చమురు అవసరాల్లో ఇరాన్ వాటా 12.6 శాతానికి చేరుకుంది. ఇదే గరిష్ట స్థాయి. 2018లో దిగుమతులు 23 ఎంఎంటీలకు తగ్గినా, ఇరాన్ వాటా 10.4 శాతంగా కొనసాగింది. 2019లో 24 ఎంఎంటీల దిగుమతులతో ఇరాన్ వాటా 10.6 శాతంగా నమోదైంది. అయితే 2019 మేలో అమెరికా ఇరాన్‌పై ఆంక్షలను కఠినతరం చేసి, చమురు కొనుగోలు చేసే దేశాలకు ఇచ్చిన మినహాయింపులను రద్దు చేయడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దీంతో భారత్ ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లను నిలిపి వేయాల్సి వచ్చింది. ఈ ప్రభావం 2020లో స్పష్టంగా కనిపించింది. ఆ ఏడాది భారత్ కేవలం 2 ఎంఎంటీల చమురును మాత్రమే ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. దీంతో దేశ మొత్తం చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా 1 శాతం కంటే దిగువకు పడిపోయింది. ఇటీవల నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ (ఎన్ఐఓసీ) భారత రిఫైనరీలు, వ్యాపార సంస్థలను సంప్రదించి భవిష్యత్ చమురు సరఫరాలపై చర్చలు ప్రారంభించి నట్లు సమాచారం. అయితే భారత రిఫైనరీలు ప్రస్తుతం జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. అమెరికా ఆంక్షలపై స్పష్టత, చెల్లింపు విధానాలు, షిప్పింగ్ మరియు బీమా సౌకర్యాలపై భరోసా లభించిన తర్వాతే పెద్ద ఎత్తున కొనుగోళ్లపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కెప్లర్ డేటా ప్రకారం, జూన్ నెలలో భారత్ రోజుకు సుమారు 73 వేల బ్యారెళ్ల ఇరాన్ ముడి చమురును దిగుమతి చేసుకుంది. ఏప్రిల్‌లో పరిమిత స్థాయిలో పునఃప్రారంభమైన సరఫరాలు క్రమంగా పెరుగుతున్నట్లు ఇది సూచిస్తోంది.

# నిషేధిత భూమిలో క్వారీ లీజుల మంజూరుపై హైకోర్టులో విచారణ

**- అకుతోటపల్లి గ్రామస్తుల పిటిషన్..**
**జూలై 7కు వాయిదా**



**ఆమనగల్లు, జూన్ 25( మహాప్రభ )**
అకుతోటపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 304లో క్వారీ లీజుల మంజూరు, క్రషర్ యూనిట్ల స్థాపన వ్యవహారం తెలంగాణ హైకోర్టుకు చేరింది. ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఈ భూమి 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉండగా, అదే భూమిలో క్వారీ లీజులు మంజూరు చేసి మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు, స్థానిక నివాసితులు హైకోర్టును ఆశ్రయించి, నిషేధిత భూమిలో మైనింగ్ కార్యకలాపాలు కొనసాగించడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ పిటిషన్ దాఖలు చేశారు. గ్రామానికి అత్యంత సమీపంలోనే క్వారీలు, క్రషర్ యూనిట్లు ఏర్పాటు చేయడంతో పర్యావరణ కాలుష్యం, దుమ్ము, శబ్ద కాలుష్యంతో పాటు ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని పిటిషన్‌లో వివరించారు. ఈ కేసును గౌరవ న్యాయమూర్తి ఎన్.వి. శ్రవణ్ కుమార్ విచారించారు. గ్రామానికి 400 మీటర్ల పరిధిలోనే క్వారీ కార్యకలాపాలు జరుగుతున్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మైనింగ్ కార్యకలాపాలపై గ్రామస్తులు వివిధ ప్రభుత్వ శాఖలకు సమర్పించిన అభ్యంతరాలు, ఫిర్యాదులను కూడా కోర్టు పరిశీలించింది. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం కేసుకు సంబంధించిన తదుపరి విచారణను జూలై 7, 2026కు వాయిదా వేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారగా, హైకోర్టు తుది నిర్ణయంపై గ్రామస్తులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గ్రామ పరిసరాల్లో కొనసాగుతున్న మైనింగ్ కార్యకలాపాలపై అధికారులు తీసుకునే చర్యలపై కూడా ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది.

# భూసార పరిరక్షణతోనే రైతుకు భవిష్యత్ భరోసా

**- శాస్త్రవేత్తలు శ్రీకృష్ణ, సుధీర్**
**- ఆకుతోటపల్లిలో రైతులకు శాస్త్రవేత్తల అవగాహన..**
**సేంద్రియ సాగుపై ప్రత్యేక దృష్టి**




**ఆమనగల్లు, జూన్ 25( మహాప్రభ )**
వ్యవసాయ రంగంలో పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కోవాలంటే రైతులు సుస్థిర వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీకృష్ణ, సుధీర్ సూచించారు. ఆమనగల్లు మండలంలోని ఆకుతోటపల్లి రైతు వేదికలో గురువారం కేవీకే రంగారెడ్డి, ఐసీఏఆర్ - క్రిడా సంయుక్త ఆధ్వర్యంలో "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్త డా. శ్రీకృష్ణ మాట్లాడుతూ.. భూసారాన్ని కాపాడుకోవడం నేటి రైతాంగానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల నేల సారవంతత తగ్గిపోతుందని, సేంద్రియ ఎరువులు, సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. రైతులు పంటల మార్పిడి, జీవ ఎరువుల వినియోగం వంటి విధానాలను పాటించాలని సూచించారు. మరో శాస్త్రవేత్త డా. సుధీర్ మాట్లాడుతూ.. గ్రామీణ రైతులకు అదనపు ఆదాయ వనరుగా పేరటి కోళ్ల పెంపకం ఉపయోగపడుతుందని తెలిపారు. తక్కువ ఖర్చుతో కోళ్ల పెంపకం చేపట్టి వ్యవసాయంతో పాటు ఉపాధి అవకాశాలను పెంచుకోవచ్చని చెప్పారు. రైతులు కేవలం పంటలపైనే ఆధారపడకుండా అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలపై కూడా దృష్టి సారించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఏఈవో భూదేవి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రైతులతో ముచ్చటించారు. అనంతరం రైతుల సందేహాలకు శాస్త్రవేత్తలు సమాధానాలు ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో మండలంలోని పలువురు రైతులు పాల్గొని సుస్థిర వ్యవసాయ పద్ధతులపై ఆసక్తి కనబరిచారు.

# జూనియర్ న్యాయవాదులకు మార్గదర్శిగా క్రాంతి కిరణ్

**- బార్ అధ్యక్షుడు యదిలాల్**
**- ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**



**ఆమనగల్లు, జూన్ 25( మహాప్రభ )**
న్యాయశాఖ సీనియర్ సూపరింటెండెంట్, న్యాయ రచయిత క్రాంతి కిరణ్‌ను ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో పూలమాలలు, శాలువాలతో ఆయనను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అండేకార్ యాదిలాల్ మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గంలోని రావిచేడ్ గ్రామానికి చెందిన క్రాంతి కిరణ్ న్యాయరంగంలో విశేష సేవలు అందిస్తూ ఎంతోమంది యువ న్యాయవాదులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా జూనియర్ న్యాయవాదుల కోసం సరళమైన భాషలో న్యాయ సంబంధిత పుస్తకాలను రచించి వారికి మార్గదర్శకుడిగా నిలిచారని కొనియాడారు. అనంతరం క్రాంతి కిరణ్ రచించిన పుస్తకాలను ఆమనగల్లు బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులకు అందజేశారు. న్యాయవృత్తిలో ప్రావీణ్యం పెంపొందించుకోవడంలో ఈ గ్రంథాలు ఎంతో ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు లక్ష్మణ్ శర్మ, మల్లేపల్లి జగన్, చిందం కృష్ణయ్య, బార్ అసోసియేషన్ కోశాధికారి మల్లేష్, క్రీడా కార్యదర్శి సంతోష్ కుమార్, న్యాయవాదులు ఆంజనేయులు, రామకృష్ణ, జగన్ గౌడ్, కొప్పు కృష్ణ, ప్రభు నాయక్, శ్రీనివాస్, మహేశ్వర్, శ్రీశైలం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పక్షవాతంతో బాధపడుతున్న సాయిలయ్యకు అండగా కౌన్సిలర్ రాము

**- వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేత**



**ఆమనగల్లు,జూన్ 25( మహాప్రభ )**
పక్షవాతంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామానికి చెందిన ఇర్లపల్లి సాయిలయ్యకు ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ పాపిశెట్టి రాము ఆర్థిక సాయం అందజేశారు. సాయిలయ్య అనారోగ్య పరిస్థితి గురించి ఇర్లపల్లి శేఖర్ ద్వారా తెలుసుకున్న పాపిశెట్టి రాము బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స ఖర్చుల కోసం నగదు సహాయం అందజేసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దని, భవిష్యత్తులో కూడా తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అయన వెంట రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్, దేరంగుల భుజంగం, రాకేష్, కుటుంబ సభ్యులు, ఉన్నారు.


# వివాహ వేడుకల్లో కౌన్సిలర్ రాము



**ఆమనగల్లు, జూన్ 25( మహాప్రభ )**
ప్రముఖ సంఘ సేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ పాపిశెట్టి రాము గురువారం కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న రాము కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమాజంలో కుటుంబ విలువలు, సాంప్రదాయాలకు వివాహ బంధం ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రామన్న మిత్ర మండలి సభ్యులు శ్రీను నాయక్, దేరంగుల భుజంగం, రాకేష్‌తో పాటు పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్‌లో 'ఎస్టీ రిజర్వేషన్ల స్వర్ణోత్సవ బస్సు యాత్ర'

-బస్సు యాత్ర కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ జూన్ 25( మహాప్రభ )**
హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో గిరిజనులు, ఎరుకలు, యానాది తెగలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఎస్టీ రిజర్వేషన్ల స్వర్ణోత్సవ బస్సు యాత్ర కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యేనేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్తో పాటు రాష్ట్రంలోని గిరిజన ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గిరిజనుల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధికి ఎస్టీ రిజర్వేషన్లు కీలక మలుపుగా నిలిచాయని అన్నారు. గిరిజనులకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించి వారి అభ్యున్నతికి బాటలు వేసిన కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక పాత్రను గుర్తు చేశారు. గిరిజనుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ మరియు సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. గిరిజన సమాజం సాధించిన విజయాలను స్మరించుకుంటూ, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించే దిశగా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గిరిజనుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి అభ్యున్నతి కోసం ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గిరిజన సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గిరిజన యువత పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా

## షాబాద్ గిరిజన తాండాలో ఘనంగా ప్రారంభమైన సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు.




**మెదక్ జిల్లా -25జూన్(మహాప్రభ )**
మెదక్ జిల్లా,టేక్మాల్ మండల పరిధిలోని షాబాద్ గిరిజన తాండాలో సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయాన్నే ఆలయ అర్చకులు గణపతి హోమం,పుణ్యాహ వచనం,అఖండ దీపారాధన తదితర కార్యక్రమాలు నిర్వహించారు.మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలలో మొదటి రోజు సర్పంచ్ ప్రభు దంపతులు పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ఆయా తండాలకు చెందిన గిరిజన ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## చందంపేట నూతన తహశీల్దార్‌కు ఘన సన్మానం



**దేవరకొండ జూన్ 25 ( మహాప్రభ )**
చందంపేట మండలానికి నూతన ఎమ్మార్వో గా విచ్చేసిన టి.సత్యనారాయణ గౌడ్ కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం సభ్యులు కలిసి శాలువతో, మెమంటూ అందించి ఘనంగా సన్మానించారు. స్వాగతం పలికినారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైనటువంటి చందంపేటకు మీరు రావడం చాలా సంతోషదాయకం అని అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి భూ సమస్యలపై తక్షణమే పరిష్కరించాలని కోరారు. మీ సహాయ సహకారాలు మాకు ఎప్పుడు ఉండాలని, మా సంఘం యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజకవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, గరిడి విజయ విజయభాస్కర్, బొమ్మ శ్రీనివాస్ యాదవ్, చితిరాల చిన్న రామచంద్రన్ గౌడ్, లింగాలనగేష్ గౌడ్, నేలపట్ల శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్



**దేవరకొండ జూన్ 25 ( మహాప్రభ )**
దేవరకొండ ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీ టీచర్ మరియు హెల్పర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైనట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీడీపీఓ , సీనియర్ అసిస్టెంట్ హిమవర్ధన్, మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

**ముఖ్య వివరాలు:**
**ఖాళీల వివరాలు:** మొత్తం 25 అంగన్వాడీ టీచర్ పోస్టులు మరియు 71 అంగన్వాడీ హెల్పర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడమైనది.
**దరఖాస్తు ప్రక్రియ:** అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ నెల 27వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.
అభ్యర్థి సంబంధిత అంగన్వాడీ కేంద్ర పరిధిలోని (రూరల్ అయితే గ్రామపంచాయితీ, అర్బన్ అయితే వార్డు) స్థానికురాలై ఉండాలి.
**విద్యార్హత:** ఇంటర్మీడియట్ (10ం2) ఉత్తీర్ణులై ఉండాలి.
**వయోపరిమితి:** నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నాటికి 18 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి.
ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు వర్తిస్తాయి మరియు స్థానిక మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
**దరఖాస్తు గడువు:**
అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మరియు అవసరమైన ధృవపత్రాల స్కాన్ కాపీలను 10-07-2026 సాయంత్రం 5:00 గంటల లోపు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వెబ్‌సైట్ https://mis.tgwdcw.nic.in ద్వారా సమర్పించాలి.

# ఓటరు జాబితా సవరణపై బీఎల్‌ఓలు, బీఎల్‌ఏల సమన్వయ సమావేశం



**దేవరకొండ జూన్ 25 ( మహాప్రభ )**
బుధవారం దేవరకొండ ఎం కె ఆర్ డిగ్రీ కళాశాలలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు బూత్ స్థాయి అధికారులు (బిఎల్ ఒఎస్) మరియు రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు (బిఎల్ ఎ . ఎస్.) సమన్వయంతో పనిచేయాలని తహశీల్దార్ ఈ సంజీవ్ కుమార్ పిలుపునిచ్చారు. దేవరకొండ మండల పరిధిలోని బీఎల్‌ఓలు మరియు వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బీఎల్‌ఏలతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో అధికారులు ముఖ్యమైన మార్గదర్శకాలను జారీ చేశారు:
కొత్త ఓటర్ల నమోదు: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ (ముఖ్యంగా యువతను) ఓటర్లుగా నమోదు చేసేందుకు ఫారం-6 ద్వారా దరఖాస్తులు స్వీకరించాలి.
తప్పుల సవరణ: ఓటరు కార్డులలో పేర్లు, వయస్సు, ఫోటోలు, అడ్రస్ తప్పుగా ఉంటే ఫారం-8 ద్వారా సరిచేయాలి.
జాబితా ప్రక్షాళన: మరణించిన వారి పేర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు మరియు ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు హక్కు ఉన్నట్లయితే, నిబంధనల ప్రకారం ఫారం-7 ద్వారా వాటిని ఓటరు జాబితా నుండి తొలగించాలి.
**సమన్వయం:** రాజకీయ పార్టీల ప్రతినిధులు (బిఎల్ ఎ.ఎస్.) తమ పరిధిలోని అర్హులైన ఓటర్ల వివరాలను బీఎల్‌ఓల దృష్టికి తీసుకువచ్చి, పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి.
పోలింగ్ కేంద్రాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులు బీఎల్‌ఓలను ఆదేశించారు. ఈ సదవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.
ఈ సమావేశంలో ఎన్నికల సిబంది మరియు , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సూపర్ వైజర్లు మరియు బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.


## ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ప్రారంభం

- ఆర్డీవో పద్మప్రియ



**దేవరకొండ జూన్ 25( మహాప్రభ)**
దేవరకొండ పట్టణంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ( 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ) ప్రక్రియను ఆర్డీవో పద్మప్రియ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. పట్టణంలోని 16వ వార్డులో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఆమె, ఓటర్ల నమోదు ప్రక్రియ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి, ఎన్యుమరేషన్ ఫారమ్‌లను అందజేస్తారని వెల్లడించారు. ఓటర్లు తమ వివరాలను నమోదు చేసుకునేందుకు, సవరణలు చేసుకునేందుకు ఈ ఫారమ్‌లను నింపి సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంజీవ్ కుమార్, వార్డు కౌన్సిలర్ రూపం నాయక్, నాయకులు పున్న వెంకటేష్, రైస్, రవికుమార్, ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ 20 వార్డులో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ పంపిణీ



**దేవరకొండ డివిజన్ జూన్ 25( మహాప్రభ)**
దేవరకొండ 20 వార్డులో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ పత్రాలు పంపిణీ సవరణ సర్( శ్రీ) గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ బూతు లెవల్ ఆఫీసర్స్ ఇంటింటికి ఎన్నిమరైజేషన్ అందిస్తారని ఓటర్ల వివరాలను నింపుటకు సహకరిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఎల్ఓ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## చందంపేట మండల కాంగ్రెస్

-పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డికి ఘన సన్మానం.



**దేవరకొండ డివిజన్ జూన్ 25( మహాప్రభ** చందంపేట మండల కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మల్లారెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా ల తో సన్మానించారుఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, కాంగ్రెస్ పార్టీకి బలోపేతానికి తమ వంతు సహకారం అందిస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలేపల్లి గ్రామ వార్డు సభ్యుడు అబ్బోని తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగిళ్ల శ్రీను, అంబేద్కర్ యువజన సంఘం చందంపేట మండల అధ్యక్షుడు నాగిళ్ల వెంకటయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## దాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిజిటల్ బ్యాంకింగ్ పై అవగాహన కార్యక్రమం



**శాలిగౌరారం, జూన్ 25 మహాప్రభ**
మండల పరిధిలోని చిత్తలూరు గ్రామంలో దాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విలేజ్ యూత్ క్యాంప్ నిర్వహించారు. నకిరేకల్ సి ఎఫ్ ఎల్ కోఆర్డినేటర్ బాతరాజు నాగలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ యూత్ కి డిజిటల్ బ్యాంకింగ్ గురించి అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిజిటల్ బ్యాంకింగ్ ఉపయోగించే సమయంలో ఓటిపి,ఏటీఎం పిన్,పాస్వర్డ్ వంటి రహస్య సమాచారాన్ని ఎవరికీ చెప్పకూడదని,తెలియని లింకు ఓపెన్ చేయకూడదని,అధికారిక బ్యాంక్ యాప్ లని మాత్రమే వాడాలని వివరించారు.డిజిటల్ బ్యాంకింగ్ ను సురక్షితంగా ఉపయోగించడం ద్వారా డిజిటల్ ఇండియా అభివృద్ధికి తోడ్పడుతుందని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో శాలిగౌరారం బ్లాక్ అసోసియేట్ వేముల ఆంజనేయులు,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 15వ వార్డు సమస్యలపై కమిషనర్‌కు నివేదన



**పెద్దపల్లి, జూన్ 25 మహాప్రభ**
15వ వార్డులోని సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వార్డును సందర్శించారు. కౌన్సిలర్ పెంజర్ల రాకేష్ ఈ సందర్భంగా కమిషనర్‌కు వివరాలు అందించారు.ఎస్సారెస్పీ కెనాల్‌పై ఉన్న బ్రిడ్జి చెడిపోయి గుంతలుగా మారడంతో వర్షాకాలంలో నీరు నిలిచి బురదగా మారి, ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. భారీ వర్షం పడినప్పుడు పిల్లలు బ్రిడ్జి దాటలేక స్కూలుకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోందని వివరించారు. కమిషనర్ వెంటనే మరమ్మత్తులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రానున్న వర్షాల నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ప్రజలు చెత్త, ప్లాస్టిక్ కవర్లను డ్రైనేజీలో వేయరాదని సూచించారు. చెత్త వల్ల నీరు నిలిచి దోమలు వ్యాపించి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు సురేష్, అరవింద్, మున్సిపల్ అధికారులు రమాకాంత్ రాజు, ఆర్పి రజితతో పాటు 15వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## బొడ్రాయి (నాభిశిల) పండుగ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు వద్య రమేష్



**దేవరకొండ డివిజన్ జూన్ 25 ( మహాప్రభ )**
చందంపేట మండలం తెల్ దేవరపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన బొడ్రాయి నాబీ శిల పండుగ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బి.ఆర్ .ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్ గారులి అనంతరం వారిని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నున్సవత్ రాములు, బి ఆర్ ఎస్ ఉప సర్పంచ్ విజయ శాంతి - గణేష్ ,గ్రామ పెద్దలు కేతవత్ లక్మ్ నాయక్, ఏడి నున్సవత్ చందు నాయక్, కేతవత్ సర్దార్ నాయక్, గుడి సెక్రెటరీ మేకల అంజయ్య, ఇస్లావత్ టిక్కు నాయక్, ఉప సర్పంచ్ మోతి, సేవలు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాములు గౌడ్, అంజి, నరసింహ, మల్లేష్ నాయక్ మహేశ్, తదితరులు పాల్గొన్నారు

## నరసాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

**- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా జూన్ 25 మహాప్రభ**
గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ అభివృద్ధి పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు క్షేత్రస్థాయిలో తెలుసుకొని పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని సూచించారు.వర్షాకాలం నేపథ్యంలో వరదల నివారణ చర్యలు, ఘన వ్యర్థాల నిర్వహణ, పట్టణ పరిశుభ్రత, మొక్కలు నాటడం, ఎస్ఐఆర్ ప్రక్రియ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ చెరుకు సాయికుమార్ ,తాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రామాయంపేట బీసీ కాలనీ కి సీసీ రోడ్డు ప్రారంభం

**-ఎమ్మెల్యే రోహిత్ రావ్, సహకారంతో మున్సిపల్ చైర్మన్ గాజవాడ లావణ్య నాగరాజు చేతుల మీదుగా శంకుస్థాపన**



**రామాయంపేట, జూన్ 25(మహాప్రభ)**
రామాయంపేట పట్టణంలోని బీసీ కాలనీలో కొంతకాలంగా అధ్వాన్నంగా మారిన రహదారికి మోక్షం లభించింది. మున్సిపల్ చైర్మన్ గాజవాడ లావణ్య నాగరాజు చొరవతో సీసీ రోడ్డు మంజూరై గురువారం పనులు ప్రారంభమయ్యాయి.

**వర్షానికి వరదమయం:** బీసీ కాలనీలో ఉన్న ఈ రోడ్డు చిన్నపాటి వర్షానికే వరదమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికుల వినతి మేరకు మున్సిపల్ చైర్మన్ లావణ్య నాగరాజు ప్రత్యేక చొరవ తీసుకుని సీసీ రోడ్డుకు నిధులు మంజూరు చేయించారు.

చైర్మన్ చేతుల మీదుగా ప్రారంభం: ఈరోజు చైర్మన్ లావణ్య నాగరాజు స్వయంగా సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గాజవాడ నాగరాజు, దేవుని రంజిత్, గుగులోతు రవి, చింతల యాదగిరి, దాకి స్వామి, భూమ కిషన్, జీడిపల్లి సత్యనారాయణ, భూమ సీతారాములు , పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజల సహకారం కావాలి:** ఈ సందర్భంగా కౌన్సిలర్ గజవాడ నాగరాజు మాట్లాడుతూ, "ప్రజల సహకారంతోనే రామాయంపేటను అన్ని విధాలా అభివృద్ధి చేయగలం. తోటి కౌన్సిలర్లందరం కలిసి మున్సిపల్ చైర్మన్ నేతృత్వంలో రామాయంపేట అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తాం" అని తెలిపారు. రోడ్డు పనులు ప్రారంభం కావడంతో బీసీ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. త్వరగా పనులు పూర్తి చేసి ఇబ్బందులు తొలగించాలని కోరారు

## వివాహానికి హాజరైన మున్సిపల్ చైర్మన్



**రామాయంపేట జూన్ 25 మహాప్రభ**
ఈరోజు రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో 10 వ వార్డుకు చెందిన పోచమ్మల మంజుల గారి కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబానికి 10000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన మున్సిపల్ చైర్మన్ గాజవాడ లావణ్య నాగరాజు కౌన్సిలర్ దేవుని రంజిత్ , వైస్ ప్రెసిడెంట్ చింతల యాదగిరి, జిల్లా కార్యదర్శి పోచమ్మల గణేష్, మాజీ పట్టణ అధ్యక్షుడు దా కి స్వామి గుల్పర్తి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల స్వామి, మట్టి యాదగిరి యూత్ కాంగ్రెస్ నాయకులు విరాట్ నరేష్ , సుధీర్ గౌడ్ సోహెల్ గణేష్ పాల్గొనడం జరిగింది.

# ఎస్ఐఆర్ కార్యక్రమానికి బీజేపీ బూత్ లెవెల్ ఏజెంట్లు సిద్ధం

### ఓటర్ల జాబితా సవరణను విజయవంతం చేయాలి

**గడ్డిఅన్నారం - 25 జూన్ (మహాప్రభ)**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గడ్డి అన్నారం డివిజన్ పరిధిలోని సరూర్ నాగర్‌లోని భవానీ శంకర్ దేవాలయంలో ఓటర్ జాబితా ప్రత్యేక, సమగ్ర సవరణ 2026 కార్యక్రమంపై డివిజన్ స్థాయి కార్యక్రమ సమావేశం గడ్డిఅన్నారం డివిజన్ అధ్యక్షులు దాసరి జయ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితా వెన్నెముక వంటిదని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం, అనర్హుల పేర్లు తొలగించబడడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఇందుకోసం ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. జూన్ 25, 2026 నుండి ఎస్ ఐ ఆర్ కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో గడ్డిఅన్నారం డివిజన్ కు చెందిన బీజేపీ బూత్ లెవల్ ఏజెంట్లు తో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమం







అమలు విధానం, బూత్ స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, ఓటరు జాబితా పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు చేర్పుల ప్రక్రియ లపై కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు. ప్రతి పోలింగ్ బూత్ లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి ఓటరి ని జాబితాలో చేర్చేలా కృషి చేయాలని, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలకూరి రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు మురళి, శ్రీధర్ రెడ్డి, శ్రవణ్, బద్దం వివేకానంద రెడ్డి, బాబు చౌదరి, అశోక్, శ్రీకాంత్, సంతోష్ ముదిరాజ్, రత్నం, వంశీ యాదవ్, శశాంక్, దినేష్, రవి, పద్మజ, కాత్యాని, నర్సింగ్ ముదిరాజ్, శివరామ్, తరుణ్, సందీప్, కృష్ణ, సుబ్బా రెడ్డి, సంతు, భాను, హరీష్ గౌడ్, చిలకూరి మధుసూదన్ రెడ్డి, ధనరాజ్, రాజు, టీంకు, రఘునందన్ తదితరులు పాల్గొన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని బీజేపీ నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# మెదక్ జిల్లాలో పార్ట్ టైం ఉపాధ్యాయుల నియామకం

**-ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం.**
**-ఈ నెల 26 నుండి జూలై 4 వరకు దరఖాస్తుల స్వీకరణ**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

**మెదక్ జిల్లా -25జూన్ (మహాప్రభ )**
మెదక్ జిల్లాలో పార్ట్ టైం ఉపాధ్యాయుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగాల నోటిఫికేషన్కు సంబంధించి కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల పరిధిలో ఉన్న మెదక్, తూప్రాన్, రామాయంపేట, కుల్చారం పాఠశాలలు, జూనియర్ కళాశాలలో, టి జి యస్ డబ్ల్యూ ఆర్ డి సి (డబ్ల్యూ )మెదక్ డిగ్రీ కళాశాలలో మొత్తం 23 ఖాళీ పోస్టు ఉన్నట్లు పేర్కొన్నారు వీటిలో జూనియర్ లెక్చరర్లు(తెలుగు ,ఇంగ్లిష్ బోటనీ), పీజీటీలు తెలుగు కాకుండ మిగత అన్ని సబ్జెక్టులు) టీజీటీలు(తెలుగు, హిందీ, ఫిజికల్ సైన్స్, బయోసైన్స్) పిజికల్ డైరెక్టర్,



పిఈటి, లైబ్రేరియన్ పోస్టులు ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులు నిర్దేశించిన విద్యార్హతలు కలిగి ఉండాలనీ,గురుకుల విద్యాసంస్థల నిబంధనల మేరకు మహిళా విద్యాసంస్థలలో మహిళలకే ప్రాధాన్యత ఇవ్వబడుతుంది పని వివరించారు ఖాళీగా ఉన్న వివిధ బోధనా పోస్టులను 2026-27 సంవత్సరానికి పార్ట్ టైం ప్రతిపాదికన భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 26-06-2026 నుండి 04-07-2026 వరకు తమ ఒరిజినల్ , జిరాక్స్ పత్రాలతో దరఖాస్తులు సమర్పించవచ్చు. దరఖాస్తుల పరిశీలనానంతరం 06-07-2026 ఉదయం 10:00 గంటలకు టి జి యస్ డబ్ల్యూ ఆర్ యస్ జె సి (జి )మెదక్ లో సబ్జెక్టు నిపుణుల కమిటీ ద్వారా డెమో , ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి ఇతర వివరాల కోసం మెదక్ జిల్లా సమన్వయకర్త అయిన అనురాధ గని 9059526124 ఈ నంబర్ కి సంప్రదించలన్నారు.

## ఘనంగా ప్రారంభమైన మెగా సర్జికల్ క్యాంప్



**అమ్రాబాద్, జూన్ 25 మహాప్రభ**
అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌లో నాలుగో విడత మెగా సర్జికల్ క్యాంప్‌ను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఘనంగా ప్రారంభించారు. ముందస్తుగా నమోదు చేసుకున్న రోగులకు వివిధ శస్త్రచికిత్సలు నిర్వహించగా, ఎమ్మెల్యే స్వయంగా వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ క్యాంప్ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ తారాసింగ్, డాక్టర్ మహేష్, డాక్టర్ ప్రతీప్‌రాజ్, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయవంతంగా బడిబాట కార్యక్రమం



**ఖానాపూర్, జూన్ 25 మహాప్రభ**
విద్యాశాఖ ఆదేశాల మేరకు సత్తనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. మమత, పంచాయతీ కార్యదర్శి కలిసి ఇంటింటికీ వెళ్లి బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల నమోదు చేపట్టారు. గురువారం ఆప్షనల్ సెలవు ఉన్నప్పటికీ గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలను పాఠశాలలో చేర్పించారు.

## ఎన్‌హెచ్-44పై ఘోర రోడ్డు ప్రమాదం

**-కంటైనర్ లారీ-ఆటో ఢీకొని ఒకరు అక్కడికక్కడే మృతి**







**రామాయంపేట, జూన్ 25 మహాప్రభ**
NH-44 హైవేపై బస్వాపూర్ రామాయంపేట సమీపంలో బుధవారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కంటైనర్ లారీ ఆటో ఢీకొనడంతో ఒక్కరు అక్కడికక్కడే మృతి చెందారు.

ఘటన వివరాలు: రామాయంపేట బస్వాపూర్ వద్ద NH-44పైకంటైనర్ లారీ ప్రయాణికులతో వెళ్తున్న ఆటో ఢీకొనగా ఇందులో నుంచి ప్రమాదంలో ఆటో ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జు అయ్యింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఒక వ్యక్తి తీవ్ర గాయాలతో రోడ్డుపై పడిపోయి అక్కడికక్కడే మరణించారు.

లారీ వివరాలు: ప్రమాదానికి కారణమైన కంటైనర్ లారీపై మనోజ్ అని రాసి ఉంది. లారీ డ్రైవర్ ఘటనా స్థలం నుంచి పరారైనట్లు సమాచారం.

స్థానికుల రోదన: ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. మృతుల కుటుంబ సభ్యులు ఘటనా స్థలంలో కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆటోలో ఉన్న మహిళ తన చిన్నారితో భయంతో రోడ్డు పక్కన నిలబడింది.

పోలీసుల చర్యలు: సమాచారం అందు ఉన్న బిక్నూర్ ఎస్సై పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహా నీ పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బిజినెస్

## మూడు రెట్లు పెరిగిన భీమ్ యాప్ లావాదేవీలు!

ఎన్‌బీఎస్ఎల్ రూపొందించిన 'భీమ్ పేమెంట్స్ యాప్' గత 12 నెలల్లో గణనీయమైన వృద్ధిని సాధించింది. 2025 జూన్ నుండి 2026 మే మధ్య కాలంలో యాప్ ద్వారా లావాదేవీల పరిమాణం మూడు రెట్లకు పైగా పెరిగింది. 2026 మే నెలలో రూ. 26,952 కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి. తెలంగాణలో కూడా ఇదే ధోరణి కనిపించింది, నిత్యావసరాలు, ఫుడ్ అవుట్‌లెట్స్, క్విక్ కామర్స్ వంటివి ప్రధాన వినియోగ రంగాలయ్యాయి. యూపీఐ లైట్, రూపే క్రెడిట్ కార్డ్ వంటి కొత్త చెల్లింపు విధానాలను కూడా ప్రజలు విస్తృతంగా వాడుతున్నారు.

## అబ్బా సాయిరాం.. మళ్లీ తగ్గిన బంగారం, వెండి ధరలు..

### - తులం ఎంతంటే?



పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా గత కొన్నాళ్లుగా ఆల్‌టైం రికార్డుకు చేరి పరుగులు పెడుతున్న బంగారం, వెండి ధరలు ఇప్పుడు కాస్త శాంతిస్తున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం, అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాల కారణంగా గత 4 రోజులుగా బంగారం, వెండి ధరలు తగ్గుతూనే ఉన్నాయి. తాజాగా గురువారం మరోసారి ఈ ఆభరణాల ధరల్లో స్వల్ప తగ్గుదల కనిపించింది. బుధవారం ఉదయం 6గంటల నుంచి గురువారం ఉదయం 6 వరకు చూసుకుంటే.. 24 క్యారట్ల తులం బంగారంపై రూ.250 వరకు దిగొచ్చింది.

**గురువారం 6గంటలకు బంగారం, వెండి ధరలు ఇలా**

ఇక ప్రస్తుతం జాతీయ మార్కెట్‌లో 24 క్యారట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,44,320 వద్ద కొనసాగుతుండగా, 22 క్యారట్ల బంగారం ధర రూ.1,32,290గా ఉంది. ఇక 18 క్యారట్ల బంగారం ధర రూ. 1,08,240 వద్ద ట్రేడవుతుంది. అలాగే వెండి ధరలు చూసుకుంటే జాతీయ మార్కెట్‌లో కేజీ వెండి ధర రూ.2,44,900 కొనసాగుతుంది..

**దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ధరలు ఇలా**

హైదరాబాద్‌లో గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,44,320, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,32,290గా ఉంది. వెండి కిలో ధర రూ.2,39,900 ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,44,320, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,32,290 ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,44,470, 22 క్యారెట్ల ధర రూ.1,32,440 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,44,320, 22 క్యారెట్ల ధర రూ.1,32,290 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.145,630, 22 క్యారెట్ల ధర రూ.1,33,490 ఉంది. వెండి కిలో ధర రూ.2,39,900 ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,46,320, 22 క్యారెట్ల ధర రూ.1,32,290 ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 లుగా ఉంది.

## ఫుల్ ఛార్జ్‌తో 500 కిమీల జర్నీ.. తక్కువ ధరకే భారత మార్కెట్లోకి చైనా సంచలనం..!



భారతదేశంలో ఎలక్ట్రిక్ కార్ల విప్లవం వేగంగా పుంజుకుంటున్నప్పటికీ, సామాన్య మధ్యతరగతి ప్రజలకు మాత్రం ఈవీ కల ఇంకా అందని ద్రాక్షలానే మిగిలిపోయింది. మార్కెట్లో ఉన్న కార్ల ధరలు రూ. 10 లక్షలు దాటడంతో కొనుగోలుదారులు వెనుకంజ వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రముఖ చైనా వాహన దిగ్గజం బీవైడీ, సరికొత్త బడ్జెట్ ఈవీతో భారత మార్కెట్లో సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతోంది.

**మధ్యతరగతి కల నిజం కానుందా?**

మన దేశంలో లక్షలాది మంది పెట్రోల్, సీఎన్‌జీ వాహనాల నుంచి ఎలక్ట్రిక్ వైపు మారాలని ఆశపడుతున్నారు. కానీ మార్కెట్లో ఉన్న అధిక ధరలు వారి ఉత్సాహంపై నీళ్లు చల్లుతున్నాయి. ప్రస్తుతం టాటా మోటార్స్, ఎంజీ మోటార్స్ వంటి కొన్ని కంపెనీలు మాత్రమే బడ్జెట్ పరిధిలో కార్లను అందిస్తున్నప్పటికీ, పూర్తిస్థాయిలో సామాన్యుడికి అందుబాటులో ఉండే మోడళ్ల సంఖ్య చాలా తక్కువ. బ్యాటరీ తయారీ వ్యయం, ఇతర సాంకేతిక ఖర్చుల వల్ల కంపెనీలు ధరలను తగ్గించలేకపోతున్నాయి.

**అంతర్జాతీయ మార్కెట్లో 'సూపర్ హిట్'..**

చైనాకు చెందిన బీవైడీ సంస్థ ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. ఈ సంస్థకు ఉన్న అతిపెద్ద బలం ఏమిటంటే, వీరు సొంతంగా బ్యాటరీలను తయారు చేసుకుంటారు. దీనివల్ల ఉత్పత్తి వ్యయం భారీగా తగ్గుతుంది. చైనాలో ఈ కంపెనీ నుంచి వచ్చిన 'సీగల్' మోడల్ అక్కడ విపరీతమైన ప్రజాదరణ పొందింది. అంతర్జాతీయ మార్కెట్లలో దీనిని 'డాల్ఫిన్ మినీ' అనే పేరుతో విక్రయిస్తున్నారు.

# స్పోర్ట్స్


## వన్డే ప్రపంచకప్ 2027లో రో-కో ఆడాలి

### సెలక్టర్లకు రవిచంద్రన్ అశ్విన్ సూచన



వన్డే ప్రపంచకప్ 2027లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడటంపై వస్తున్న పుకార్లకు రవిచంద్రన్ అశ్విన్ గట్టి కౌంటర్ ఇచ్చాడు. వీరిద్దరిపై పనిగట్టుకుని కొందరు నెగెటివ్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డాడు. తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం వచ్చే ప్రపంచకప్‌లో రో-కో కచ్చితంగా ఆడాలని స్పష్టం చేశాడు. అలాగే బీసీసీఐ సెలక్టర్లు కూడా వీరి భవితవ్యంపై ఇప్పుడే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటే.. ఎలాంటి గందరగోళం లేకుండా వారు పూర్తి నమ్మకంతో టోర్నీకి సిద్ధమవుతారని అశ్విన్ సూచించాడు. టీమిండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ .. భవితవ్యంపై భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. వన్డే ప్రపంచకప్ 2027లో ఆడటమే లక్ష్యంగా రోహిత్, కోహ్లీ అడుగులు వేస్తున్నారు. కానీ వారు ఈ మెగా టోర్నీలో ఆడతారా.. లేదా అనే అంశంపై బీసీసీఐ ఇప్పటివరకు స్పష్టత ఇవ్వడం లేదు. కొందరు.. రోకో ప్రపంచకప్ ఆడరని.. మరికొందరు ఆడాలని కామెంట్లు చేస్తున్నారు. ఇదే విషయంపై అశ్విన్ మాట్లాడాడు. వీరిపై సెలక్టర్లు వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని సూచించాడు. ఇటీవల కాలంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గురించి వస్తున్న వార్తలు బాలేవు. కొందరు పనిగట్టుకుని నెగెటివ్ ప్రచారం చేస్తున్నారు. అసలు ఎక్కడ నుంచి ఇలాంటి నెగెటివ్ ప్రచారం వస్తోందో తెలియడం లేదు. కొందరు మాత్రం ఈ ఇద్దరు ప్రపంచ కప్‌లో ఆడకూడదని గట్టిగా కోరుకుంటున్నారు. ఎందుకు ఇలాంటి ఆలోచన చేస్తున్నారో మాత్రం అర్థం కావడంలేదు. కొందరేమో వారు ఆడకపోవచ్చని అనుమానాలు వచ్చేలా మాట్లాడుతున్నారు. మరికొందరు మాత్రం రో-కో ఉంటేనే బాగుంటుందంటారు. నా వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం వన్డే ప్రపంచకప్ 2027లో రోహిత్, కోహ్లీ తప్పకుండా ఆడాలి" అని అశ్విన్ వ్యాఖ్యానించాడు. ఇదే సమయంలో అశ్విన్.. భారత సెలక్టర్లకు కీలక సూచన చేశాడు. "దక్షిణాఫ్రికా వేదికగా జరిగే వన్డే ప్రపంచ కప్‌లో కోహ్లీ, రోహిత్ ఉండాలని మీరు కోరుకుంటే.. ఇప్పుడే నిర్ణయం తీసుకోండి. అలా చేయడం వల్ల టోర్నీ నాటికి వారు పూర్తి సన్నద్ధతతో, విశ్వాసంతో ఉంటారు. ఒకవేళ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోతే.. మున్ముందు ఈ అంశం మరింత సంక్లిష్టంగా మారుతుంది. గందరగోళానికి దారి తీస్తుంది" అని రవిచంద్రన్ అశ్విన్ తన మనసులోని మాటను బయటపెట్టాడు. రోహిత్, కోహ్లీ టెస్ట్, టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించి కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నారు. రోహిత్ ఇటీవల అఫ్ఘాన్‌తో వన్డే సిరీస్‌లో రాణించాడు. గాయం కారణంగా కోహ్లీ ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. వచ్చే నెలలో ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో వీరిద్దరూ పాల్గొనే అవకాశం ఉంది.

## 15మందితో టీమిండియా వన్డే ప్రపంచకప్ 2027 స్క్వాడ్..





వన్డే ప్రపంచకప్ 2027 లక్ష్యంగా టీమిండియా ఇప్పటి నుంచే సరికొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. త్వరలో ఇంగ్లాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్ కోసం ప్రకటించిన జట్టును పరిశీలిస్తే.. రాబోయే ప్రపంచకప్‌లో భారత్ తరపున బరిలోకి దిగే 15 మంది ఆటగాళ్లు ఎవరనేదానిపై ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, సెలెక్టర్లు ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి ఇంగ్లాండ్ పర్యటన కోసం బలిష్టమైన వన్డే జట్టును ప్రకటించింది. జూలై 19 నుంచి ప్రారంభం కానున్న ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కేవలం ద్వైపాక్షిక సమరం మాత్రమే కాదు.. రాబోయే 2027 వన్డే ప్రపంచకప్‌నకు పునాది అని విశ్లేషకులు భావిస్తున్నారు. జట్టులో సీనియర్ల పునరాగమనం, కుర్రాళ్ళకు దక్కిన అవకాశాలను బట్టి చూస్తే, రాబోయే నాలుగేళ్ల పాటు వన్డేల్లో కొనసాగే కోర్ టీమ్ ఇదేనని స్పష్టమవుతోంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలో సెలెక్షన్ కమిటీ దీర్ఘకాలిక ప్రణాళికతోనే ఈ అడుగులు వేసింది. ఈ సిరీస్ కోసం భారత జట్టులోకి రన్‌మెషీన్ విరాట్ కోహ్లీ తిరిగి వచ్చారు. అయితే, అఫ్గానిస్తాన్‌తో జరిగిన వన్డేలో కేవలం 86 బంతుల్లో 110 పరుగులతో అద్భుత శతకం బాదిన యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు ఈ జట్టులో చోటు దక్కకపోవడం గమనార్హం. జైస్వాల్ స్థానంలోనే కోహ్లీ జట్టులోకి వచ్చారు. వీరితో పాటు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ కూడా జట్టులోకి తిరిగొచ్చారు. అఫ్గాన్ సిరీస్‌లో ఆకట్టుకున్న ప్రిన్స్ యాదవ్, హర్ష్ దూబే వంటి యువ ఆటగాళ్లను సీనియర్ల కోసం పక్కన పెట్టక తప్పలేదు. మెగా టోర్నీల అనుభవం దృష్ట్యా పెద్ద లీగ్‌లలో సీనియర్లకే గంభీర్ మొగ్గు చూపుతారని దీన్నిబట్టి అర్థమవుతోంది. ప్రస్తుత ఇంగ్లాండ్ సిరీస్‌కు తెలుగు ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి ఎంపికయ్యాడు. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పూర్తి ఫిట్‌నెస్‌తో లేకపోవడం వల్లే నితీష్‌కు ఈ అవకాశం దక్కింది. అయితే, ప్రపంచకప్ 2027 నాటికి హార్దిక్ పాండ్యా గనుక పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తే జట్టులో ఆయనకే మొదటి ప్రాధాన్యత ఉంటుంది. ఐసీసీ టోర్నమెంట్‌లలో హార్దిక్ ట్రాక్ రికార్డ్ అద్భుతంగా ఉన్నందున, ఆయన జట్టులో ఉండటం ఖాయం. ఒకవేళ హార్దిక్ అందుబాటులో లేకపోతే బ్యాకప్ ఆల్‌రౌండర్‌గా నితీష్ రెడ్డి రేసులో నిలుస్తారు. ప్రపంచకప్ 2027 రేసులో ఉండే ఆ 15 మంది అంచనా జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, జస్ప్రీత్ బుమ్రా, గుర్నూర్ బ్రార్, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా.

# స్పోర్ట్స్

## కల నిజమాయే..

### నాకౌట్ బెర్తుతో చరిత్ర సృష్టించిన దక్షిణాఫ్రికా..!





ఫిఫా వరల్డ్‌కప్‌లో దక్షిణాఫ్రికా చరిత్ర సృష్టించింది. ఏళ్ల ఎదురుచూపులకు మంగళం పలుకుతూ తొలిసారి లీగ్ దశను దాటింది. గ్రూప్ స్టేజ్ చివరి మ్యాచ్‌లో దక్షిణ కొరియాను ఓడించిన సఫారీ టీమ్ నాకౌట్‌లో అడుగుపెట్టింది. కీలకమైన గోల్‌తో తపెలో మసెకో కోట్లాది మంది ఆశల్ని నిజం చేశాడు. దాంతో.. నాకౌట్ బెర్తు ద్వారా దక్షిణాఫ్రికా ఫుట్‌బాల్‌లో కొత్త అధ్యాయం మొదలైంది. సాకర్ ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా కల నిజమైంది. ప్రతిసారి లీగ్ దశలోనే నిష్క్రమించే ఆ జట్టు ఈసారి అందర్నీ ఆశ్చర్యపరుస్తూ నాకౌట్‌కు దూసుకెళ్లింది. కెనడా, మెక్సికో, అమెరికా సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఎడిషన్‌ను సరైన సన్నాహకాలు లేకుండానే ఆరంభించిన సఫారీ టీమ్.. మెక్సికో చేతిలో కంగుతిన్నది. అయితే.. చెక్ రిపబ్లిక్‌తో డ్రా చేసుకోవడం కలిసొచ్చింది. గురువారం దక్షిణ కొరియాపై అదిరే ఆటతో లీగ్ దశ గండాన్ని దాటింది దక్షిణాఫ్రికా. ఉత్కంఠ పోరులో ఇరుజట్లు గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నించాయి. చివరకు తపెలో మసెకో ప్రత్యర్థి డిఫెన్స్‌ను ఛేదిస్తూ బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపగా 1-0తో రెయిన్‌బో టీమ్ నాకౌట్ బెర్తు పట్టేసింది

# ఓటీటీ నుంచి థియేటర్లలోకి.. 'మిర్జాపూర్ ది మూవీ' టీజర్ విడుదల!




అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై రచ్చ చేయడానికి సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో మూడు సీజన్ల పాటు ఓటీటీ ప్రేక్షకులను అలరించిన ఈ సిరీస్, ఇప్పుడు 'మిర్జాపూర్: ది మూవీ' పేరుతో భారీ ఫీచర్ ఫిల్మ్‌గా రాబోతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమాకు సంబంధించిన అధికారిక టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో పంకజ్ త్రిపాఠి కాలీన్ భయ్యాగా, అలీ ఫజల్ గుడ్డూ భయ్యాగా, దివ్యేందు మున్నా భయ్యాగా తమ ఐకానిక్ పాత్రల్లో మళ్లీ కనిపించి అభిమానులను అలరించారు. మరోవైపు ఈ చిత్రంలో రవి కిషన్, పంచాయత్ ఫేమ్ జితేంద్ర కుమార్ కీలక పాత్రల్లో ఎంట్రీ ఇస్తూ మరింత ఆసక్తిని పెంచుతున్నారు. రెండు నిమిషాల కంటే ఎక్కువ నిడివి ఉన్న ఈ టీజర్ పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ, మరింత భారీ యాక్షన్ మరియు పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సాగింది. ఈ సారి కేవలం మిర్జాపూర్ గద్దె కోసమే కాకుండా అధికారం కోసం కూడా యుద్ధం జరగబోతోందని టీజర్‌తో స్పష్టమవుతుంది. ఈ చిత్రం సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కేవలం హిందీలోనే కాకుండా ఇతర భాషలో కూడా థియేటర్లలో విడుదలరాబోతున్నట్లు తెలుస్తుంది.

# ఓజి -2 సీక్వెల్‌కు పవన్ రెడీ

## సోషల్ మీడియాలో స్పెషల్ వీడియో విడుదల




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ' బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'ఓజీ 2' రానున్న విషయం ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా, తాజాగా ఆ సినిమా పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం గురువారం ఒక స్పెషల్ వీడియోను సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. 'గంభీర కథ సిద్ధమవుతోంది. తుపాను రావడానికి ముందు నిశ్శబ్దం ఉంటుంది' అనే పవర్‌ఫుల్ క్యాప్షన్‌తో ఈ అప్‌డేట్ ఇచ్చారు. విడుదలైన వీడియోలో డైరెక్టర్ సుజీత్‌తో కలిసి పవన్ కళ్యాణ్ స్క్రిప్ట్ గురించి చర్చిస్తున్న విజువల్స్ ఉన్నాయి. చివర్లో పవన్ కళ్యాణ్ 'నేను రెడీ' అని చెప్పడం నెటిజన్లను, మెగా అభిమానులను విపరీతంగా ఆకర్షిస్తోంది. దీంతో 'ఓజీ 2' షూటింగ్ త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుందని స్పష్టమవుతోంది. మొదటి భాగానికి సంగీత దర్శకుడిగా పని చేసిన థమన్ ఎస్ ఈ సీక్వెల్‌కు కూడా మ్యూజిక్ అందించనున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఇప్పటికే పీక్స్‌లో ఉన్నాయి. 'ఓజీ' మొదటి భాగంలో చూపించిన పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ వరల్డ్‌ను ఈ సీక్వెల్‌లో మరింత పెద్ద స్థాయిలో, కొత్త కోణంలో చూపించనున్నారని టాక్. ప్రస్తుతం రాజకీయాలతో బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్, 'ఓజీ 2' కోసం డేట్స్ కేటాయించడంతో అభిమానుల్లో ఫుల్ జోష్ నెలకొంది.

# ఓటీటీలోకి వచ్చేసిన 'అవతార్ 3'.. తెలుగులోనూ స్ట్రీమింగ్!




హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు జేమ్స్ కామెరాన్ అద్భుత సృష్టి, బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన విజువల్ వండర్ "అవతార్: ఫైర్ అండ్ యాష్" (అవతార్ 3) ఎట్టకేలకు ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియోహాట్‌స్టార్ వేదికగా ఈ విజువల్ వండర్ బుధవారం సాయంత్రం నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రాన్ని ఇంగ్లీష్‌తో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ప్రేక్షకులు వీక్షించవచ్చు. 'అవతార్' ఫ్రాంచైజీలో వచ్చిన ఈ మూడో భాగంలో దర్శకుడు జేమ్స్ కామెరాన్ సరికొత్త ప్రపంచాన్ని చూపించారు. మొదటి భాగంలో అడవులు, రెండో భాగంలో సముద్ర గర్భాన్ని అన్వేషించిన ఆయన.. ఈ 'ఫైర్ అండ్ యాష్'లో 'యాష్ పీపుల్' (బూడిద తెగ) అనే క్రూరమైన స్వభావం గల సరికొత్త నావి క్లాన్‌ను పరిచయం చేశారు.

# అలాంటి అబ్బాయిలనే లైఫ్ పార్ట్‌నర్‌గా చేసుకోండి..


## అమ్మాయిలకు సమంత స్ట్రాంగ్ మెసేజ్

దాదాపు మూడేళ్ల గ్యాప్ తర్వాత సమంత ఫుల్ లెంగ్త్ రోల్ లో నటించిన సినిమా 'మా ఇంటి బంగారం'. జూన్ 19న విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకుపోతోంది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతూ ట్రేడ్ నిపుణులను సైతం ఆశ్చర్యపరుస్తోంది. ఇప్పటికే ఈ సినిమా రూ.50 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. అటు ఓవర్సీస్ లోనూ ఈ సినిమా కలెక్షన్లు 2 మిలియన్ డాలర్లకు చేరువగా ఉన్నాయి. సినిమాకు సూపర్ హిట్ టాక్ వచ్చిన నేపథ్యంలో బుధవారం (జూన్ 25) మా ఇంటి బంగారం సక్సెస్ మీట్ నిర్వహించారు. హైదరాబాద్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమానికి సమంతతో పాటు చిత్ర బృందమంతా హాజరైంది. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానాలిచ్చింది సమంత. ఇదే క్రమంలో రిలేషన్ షిప్స్, జీవిత భాగస్వామి ఎంపిక విషయంలో అమ్మాయిలకు కీలకమైన సలహాలు ఇచ్చింది సమంత. 'మన కెరిర్ మన చేతుల్లో ఉంటుంది కానీ రిలేషన్ షిప్ అనేది మన కంట్రోల్ లో ఉండదు. కొన్నిసార్లు అది సంక్లిష్టంగా మారుతుంది. ముఖ్యంగా మహిళలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునేటప్పుడు.. మీ విజయాన్ని చూసి ఈర్ష్య పడకుండా, గర్వంగా చెప్పుకునే, సంతోషంగా సెలబ్రేషన్స్ చేసుకునే వ్యక్తిని మాత్రమే సెలెక్ట్ చేసుకోండి' అని సమంత చెప్పుకొచ్చింది. కాగా గతంలో వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఇబ్బందులు పడింది సమంత. ఈ నేపథ్యంలో ఆమె చేసిన కామెంట్స్ ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. ఇక మా ఇంటి బంగారం సినిమా విషయానికి వస్తే.. నందిని రెడ్డి ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. సమంతతో పాటు శ్రీనివాస గవిరెడ్డి, మంజూష, దిగంత్, గుల్షన్ దేవయ్య, శ్రీముఖి, గౌతమీ, ఆనంద్, లక్ష్మీ తదితరులు ఈ మూవీలో కీలక పాత్రలు పోషించారు. ట్రాలాలా పిక్చర్స్ బ్యానర్ మీద సమంత, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు సంయుక్తంగా మా ఇంటి బంగారం సినిమాను నిర్మించారు. సంతోష్ నారాయణన్ ఈ సినిమాకు స్వరాలు సమకూర్చారు.



# రూ.500 కోట్ల క్లబ్‌కు 'పెద్ది' దూరం..

## 'దేవర' రికార్డును అందుకోలేకపోయిన రామ్ చరణ్ సినిమా




మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ కథానాయికగా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగించింది. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం భారీ వసూళ్లను నమోదు చేసి రామ్ చరణ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచింది. అయితే అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన రూ.500 కోట్ల గ్రాస్ మార్క్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలే అవకాశం కనిపిస్తోంది. 'పెద్ది' విడుదలకు ముందే సోషల్ మీడియాలో రామ్ చరణ్, ఎన్టీఆర్ అభిమానుల మధ్య రికార్డుల చర్చ జోరుగా సాగింది. ముఖ్యంగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' సినిమా సాధించిన వసూళ్లను అధిగమించడమే మెగా అభిమానుల ప్రధాన లక్ష్యంగా మారింది. 'దేవర'కు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించడంతో, 'పెద్ది' మరింత భారీ విజయాన్ని అందుకుంటుందని అభిమానులు ఆశించారు. అయితే విడుదలైన తొలి రోజే 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.135 కోట్ల గ్రాస్ వసూళ్లను నమోదు చేసి బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. మొదటి వారంలోనే సినిమా అద్భుతమైన కలెక్షన్లు సాధించి రామ్ చరణ్ కెరీర్‌లో అతిపెద్ద సోలో హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం రూ.450 కోట్ల మార్క్ దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ, థియేట్రికల్ రన్ ముగింపు దశకు చేరుకోవడంతో రూ.500 కోట్ల క్లబ్‌లో చేరడం కష్టమేనని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి ప్రారంభంలో కొన్ని విమర్శలు ఎదురయ్యాయి. ముఖ్యంగా జాన్వీ కపూర్ పాత్ర చిత్రీకరణపై సోషల్ మీడియాలో కొన్ని అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయితే చిత్రబృందం వెంటనే స్పందించి కొన్ని సన్నివేశాల్లో మార్పులు చేయడం, అదనపు సీన్లను జోడించడం ద్వారా ప్రేక్షకులకు మరింత చేరువైంది. 1990ల విజయనగరం నేపథ్యంతో రూపొందిన ఈ చిత్రంలో రవాణా సౌకర్యాలు లేని కొండ ప్రాంత ప్రజల సమస్యల కోసం పోరాడే 'పెద్ది' అనే పాత్రలో రామ్ చరణ్ కనిపించారు. కూలీగా, క్రికెటర్‌గా, రెజ్లర్‌గా మూడు విభిన్న కోణాల్లో కనిపించిన చరణ్ తన శారీరక మార్పులు, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. భావోద్వేగ సన్నివేశాలు, క్రీడా నేపథ్యం, గ్రామీణ వాతావరణం సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శించబడిన 'పెద్ది' ఇప్పుడు డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం జూలై 2 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో కూడా సినిమా అందుబాటులోకి రానుంది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com